
సాక్షి 24|7

పశ్చిమగోదావరి

మంగళవారం 29-8-2017



జిల్లా స్థాయి అధికారుల సంప్రదింపుల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భాస్కర్

అనుమతి లేనిదే జిల్లాను వదిలి వెళ్లొద్దు

అధికారులకు కలెక్టర్ ఆదేశం



సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారులు

ఏలూరు (మెట్రో) : జిల్లాలో అన్ని శాఖల అధికారులు సాధారణ సెలవులు, ప్రభుత్వ సెలవు దినాల్లో అనుమతి తీసుకున్న తర్వాతనే జిల్లా దాటి వెళ్లాలని కలెక్టర్ భాస్కర్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు పనిచేసే ప్రదేశంలో నివాసం ఉండకుండా విజయవాడ, ఇతర ప్రాంతాల నుంచి ప్రతి రోజు జిల్లాకు వస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. జిల్లాలో ఏదైనా అనుకోని ప్రమాద సంఘటన జరిగినప్పుడు సంబంధిత శాఖాధికారులు అందుబాటులో లేకుంటే పరిస్థితేమిటని ప్రశ్నించారు. ఆ సమస్యను ఎవరు పరిష్కరిస్తారన్నారు. ఇ–ఆఫీస్‌లో జిల్లా అధికారులు సెలవులు పెట్టి తన అనుమతి లేనిదే వెళ్లకూడదని కలెక్టర్ చెప్పారు. చంద్రన్న బీమా క్లెయిమ్‌ల మీద సమీక్షిస్తూ పోలీస్ శాఖ దగ్గర ఎఫ్ఐఆర్‌లు 10 పెండింగ్‌లో ఉన్నాయని వాటన్నింటినీ

మిగతా 2వ పేజీలో ▶



- పోలవరం నిర్వాసితుల వేడుకోలు
- మూడేళ్ల స్థానికత నిబంధనతో అవస్థలు
- వివాహిత మహిళల పేర్లు ప్యాకేజీ జాబితా నుంచి తొలగింపు
- అక్రమాలు జరిగాయని యువతుల ఆవేదన

న్యాయం కావాలి

కొత్త భూసేకరణ చట్టంలో ఉన్న మూడేళ్ల స్థానికత నిబంధన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులలో వివాహమైన యువతుల పాలిట శాపంగా మారింది. పుట్టినప్పటి నుంచి గ్రామంలో ఉన్నా, 2006 సర్వేలో పేర్లు నమోదు అయినా, వివాహమైన యువతులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింప చేయటం లేదు.



ప్యాకేజీ జాబితా నుంచి వివాహిత యువతుల పేర్లు తొలగించారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న నిర్వాసితులు

పోలవరం :

ఇటీవల రెవెన్యూ అధికారులు ముంపు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ఆర్అండ్ ఆర్ అర్హిదారుల పేర్లు చదివి వినిపించారు. జాబితాలో లేని వారి పేర్లు నమోదు చేసుకున్నారు. కానీ గ్రామసభల సమయానికి జాబితాలో నమోదు చేసి ఉన్న వివాహిత యువతుల పేర్లు మాత్రం జాబితాల నుంచి తొలగించారు. వీరంతా ప్యాకేజీ కోసం దరఖాస్తు చేసుకునేందుకు తహసీల్దార్ కార్యాలయానికి తరలి వచ్చారు. గ్రామసభల నాటికి మూడేళ్ల ముందు నుంచి గ్రామంలో ఉండాలనేది నిబంధన అని, వివాహమైనందున వారు గ్రామంలో ఉండరు కాబట్టి, వారి పేర్లు తొలగించామని అధికారులు చెబుతున్నారు. 2006 నుంచి ప్యాకేజీ కోసం ఎదురు చూశామని, ఇటీవలే వివాహం చేశామని, తీరా వివాహమైనందున ఆర్అండ్ఆర్ జాబితా నుంచి తమ పిల్లల పేర్లు తొలగించారని

మిగతా 2వ పేజీలో ▶



సబ్సిడీ ట్రాక్టర్లు ఎవరి కోసం?

- వరిసాగులో దమ్ముకు పెద్ద ట్రాక్టర్లు ఉపయోగించవద్దంటూ ప్రచారం
- కొనుగోలుకు మాత్రం రూ.రెండు లక్షల సబ్సిడీ
- జిల్లాకు 758 ట్రాక్టర్లు మంజూరు
- వరి రైతులకు దక్కాల్సిన సబ్సిడీ చేపలు, రొయ్యల చెరువుల యజమానులకు
- అడ్డదారిన ప్రజాప్రతినిధుల సిఫార్సులు

భీమవరం:

వ్యవసాయం దండగంటూ గతంలో బహిరంగంగానే ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు అదేబాటలో ఎక్కువ మంది రైతులకు ఉపయోగపడని పెద్ద ట్రాక్టర్లకు సబ్సిడీ ఇస్తూ చిన్న సన్నకారు రైతులను విస్మరిస్తోంది. జిల్లాలో సుమారు 5.6 లక్షల ఎకరాల్లో వరిసాగు చేస్తుండగా దాదాపు 3 లక్షల మంది కౌలు రైతులున్నారు. వరిసాగులో కూలీల ఖర్చు, ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు పెరిగి పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికితోడు ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి. దీంతో వరిసాగు చేయడమంటే భయపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ తరుణంలో

మిగతా 2వ పేజీలో ▶

కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి



ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి ఎంపీపీ పాఠశాలలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నేతలు

దేవరపల్లి : ఉద్యోగ భద్రతకు భంగం కలిగించే కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గెడ్డం దేవానందరావు, సీహెచ్.జగన్మోహన్ రావులు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న విజయవాడలో జరుగనున్న సీపీఎస్ ఉద్యోగుల మిలియన్ మార్చ్‌కి యుటీఎఫ్ ద్వారకాతిరుమల మండల శాఖ మద్దతు ప్రకటించినట్టు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని జి.కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మిలియన్ మార్చ్‌కి మండలం నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ గౌరవాధ్యక్షులు బి.గంగరాజు, ఉపాధ్యాయులు రంగారావు, రంగాచారి, శ్రీనివాసరావు, ఆంజనేయులు, కృష్ణ, శ్రీను, రవి, చినబాబు, బాలకృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు గాయాలు

అదుపుతప్పి పంటబోదెలోకి దూసుకెళ్లిన ఆటో



పంటబోదెలోకి దూసుకెళ్లిన ఆటో ఇదే

ఉండి: చెరుకువాడలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆకివీడుకు చెందిన వికాస్ కళాశాలలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు గాయాలపాలయ్యారు. ఎస్ఎఫ్ఐ నాయకుడు సాగర్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం ఆకివీడు వికాస్ కళాశాలలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న గొప్పుచెరువు ప్రాంతానికి చెందిన ఏడుగురు విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటో చెరుకువాడ సమీపంలోని రైస్‌మిల్లు వద్దకు రాగానే ముందు వెళుతున్న వాహనాన్ని క్రాస్ చేయబోయి అదుపుతప్పి పక్కనే ఉన్న పంటబోదెలోకి దూసుకుపోయింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థులు పెద్దగా కేకలు వేయడంతో అటువెళుతున్న వాహనదారులు, స్థానికులు విద్యార్థులకు సహాయం చేసారు. ఈ ప్రమాదంలో ఒక విద్యార్థినికి తీవ్ర గాయాలు అయ్యాయని తెలిసింది. విద్యార్థులను స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలించినట్టు సాగర్ తెలిపారు.

ఎసైన్డ్ భూమికి పరిహారమివ్వాలని ధర్నా

వేలేరుపాడు: వేలేరుపాడు మండలంలోని తాట్కూరుగొమ్మి రెవెన్యూలో 385 సర్వే నెంబర్‌లో అధికారులు నిలిపివేసిన ఎసైన్‌మెంట్ భూములకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ నిర్వాసిత రైతులు సోమవారం ఇక్కడి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గత మూడు నెలల క్రితమే ఈ రెవెన్యూలో నిర్వాసిత రైతులకు పరిహారం ఎకౌంట్‌లో జమఅవుతుండగా, తమకు మాత్రం పరిహారం అందడంలేదని రైతులు ఆరోపించారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

సబ్సిడీ ట్రాక్టర్లు ఎవరి కోసం?

మొదటి పేజీ తరువాయి

వరిసాగులో ఖర్చు తగ్గించడానికి వ్యవసాయశాఖ రైతులను యాంత్రీకరణ వైపు దృష్టిసారించే విధంగా ప్రచారం చేసింది. ఇందులో భాగంగా ట్రాక్టర్లు, స్ప్రేయర్లు, వరినూర్పిడి యంత్రాలు, టార్పాలిన్స్ వంటి వాటిని సబ్సిడీపై ఇస్తోంది. పెద్ద ట్రాక్టర్లతో దుక్కి దున్నితే సుమారు అడుగున్నర లోతు దమ్ముచేయడం వల్ల భూమిలో వరి పైరుకు ఉపయోగపడే సూక్ష్మ పోషకాలు నశించి పంటకు నష్టం ఏర్పడుతోందని వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రచారం చేశారు. వరి నాట్లుకు కేవలం ఆరు అంగుళాల లోతు దమ్ముచేస్తే సరిపోతుందని తెలియజేశారు. ఇందుకు పవర్ టిల్లర్లు, కృషి ట్రాక్టర్లు, రోటోవేటర్లు ఉపయోగించడం మేలని రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఎక్కువ మంది రైతులు పవర్ టిల్లర్లు, రోటోవేటర్లను ఉపయోగిస్తున్నారు. నూర్పిడికి ట్రాక్టర్లను కాకుండా నూర్పిడి యంత్రాలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.

పెద్ద ట్రాక్టర్లకు రూ.2 లక్షలు సబ్సిడీ..

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా పవర్ టిల్లర్లు, కృషి ట్రాక్టర్లు ఉపయోగించాలని వ్యవసాయశాఖ ప్రచారం చేస్తుంటే ప్రస్తుతం ప్రభుత్వం పెద్ద ట్రాక్టర్ల కొనుగోలుకు రూ. 2 లక్షలు సబ్సిడీ ఇస్తోంది. రెండు ఎకరాలు సొంత భూమి కలిగిన రైతుకు స్థానిక ప్రజాప్రతినిధి సిఫార్సు చేస్తే వ్యవసాయశాఖ సబ్సిడీపై ట్రాక్టర్ మంజూరు చేయిస్తోంది. ఈ విధంగా టూవీలర్ ట్రాక్టర్‌కు రూ. 1.5 లక్షలు, ఫోర్ వీలర్ ట్రాక్టర్‌కు రూ. రెండు లక్షలు సబ్సిడీగా ఇస్తోంది. జిల్లా మొత్తం సుమారు 758 ట్రాక్టర్లు మంజూరయ్యాయి. భీమవరం వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని భీమవరం మండలానికి 22 ట్రాక్టర్లు, వీరవాసరం మండలానికి 27, పాలకోడేరు మండలానికి 17 ట్రాక్టర్లు ప్రభుత్వం మంజూరు చేసింది. అలాగే పాలకొల్లు 25, పోడూరు 18, ఆచంట 15, యలమంచిలి 15, నరసాపురం 17, మొగల్తూరు 8, ఉండి వ్యవసాయసబ్ డివిజన్‌లోని ఉండి, ఆకివీడు, కాళ్ల మండలాలకు 59 ట్రాక్టర్లు ప్రభుత్వం మంజూరు చేసింది.

వ్యవసాయ అవసరాలకు పెద్ద ట్రాక్టర్స్ అవసరాలు అంతగా లేకపోవడంతో రైతులు సబ్సిడీ ట్రాక్టర్స్ పట్ల మక్కువ చూపడం లేదు. జిల్లాలో ఎక్కువగా రొయ్యలు, చేపల చెరువుల సాగుకు, చెరువుల్లో పూడిక తీతకు, గట్లు పటిష్టం చేయడానికి, దూరప్రాంతంలో ఉండే చెరువుల నుంచి చేపలు, రొయ్యలను ప్రధాన రహదారికి చేర్చడం, రియల్‌ఎస్టేట్ భూముల్లో మట్టి పూడిక వంటి అవసరాలకు పెద్ద ట్రాక్టర్లను ఉపయోగిస్తున్నందున చేపల, రొయ్యల రైతులు సబ్సిడీ ట్రాక్టర్లను పొందేందుకు రాజకీయనాయకులతో పైరవీలు ప్రారంభించారు.

ఇంప్రెషన్‌తో మూడు రకాల ప్రయోజనాలు

తాడితోట, (రాజమహేంద్రవరం సిటీ): వరి పైరులో తెగుళ్ల నుంచి ఇంప్రెషన్ నూతన తెగుళ్ల మందు మూడంచెల రక్షణ ఇస్తుందని ఇండోఫిల్ సంస్థ ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల సీనియర్ జనరల్ మేనేజర్ టి.నారాయణ రెడ్డి పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం జేఎన్ రోడ్డులో సూర్యా గార్డెన్స్‌లో ప్రముఖ భారతీయ బహుళ జాతి సంస్థ ఇండోఫిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో రూపొందించిన ఇంప్రెషన్ నూతన తెగుళ్ల మందును ఆయన విడుదల చేశారు. కేకే మోదీ గ్రూప్‌లో అంతర్భాగంగా ఉంటూ ప్రపంచంలోనే అతిపెద్ద కంపెనీగా ఎదిగి సుమారు 90 దేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుమారు 4.5 మిలియన్ హెక్టార్లలోని వరి సాగుకు సహకరిస్తుందన్నారు. రీజనల్ సేల్స్ మేనేజర్ ఎ.అంజిరెడ్డి మాట్లాడుతూ ఎజోల్, ట్రైజోల్ అనే రసాయనాల కలయికలతో మూడు రెట్లు ప్రభావంతో తెగుళ్లను అరికడుతుందన్నారు. వరి పైరులో పొడ (మాగుడు), అగ్గి తెగులును ఒకేసారి సమర్థవంతంగా నిర్మూలించగల అంతర్వాహిక చర్య గల మందని పేర్కొన్నారు. ప్రొడక్టు మేనేజర్ రాధే శ్యామ్ మాట్లాడుతూ ఇంప్రెషన్ వాడటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. విరుగుడు శాతం తక్కువ ఉండి బంగారు వన్నె గల బరువైన ధాన్యం అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. ప్రొడక్టు మేనేజర్ జి.పెంచల్ రాజు మాట్లాడుతూ ద్రావకం తయారు చేసేటప్పుడు మిశ్రమం చేయడం సులభతరమేకాకుండా పైరులో సమాంతరంగా అన్ని విభాగాలకు చొచ్చుకొని పోయి వివిధ రకాల తెగుళ్లను నివారణ, పర్యావరణానికి, వాడకం దారుడిని సురక్షితంమైనదని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రీజనల్ సేల్స్ మేనేజర్ కె.సుధాకర రెడ్డి, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ వై.శ్రీకర్ రెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

న్యాయం కావాలి

మొదటి పేజీ తరువాయి

నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 1200 మంది 18ఏళ్లు పైబడిన యువతులు ఉండగా, వీరిలో దాదాపు 200 మంది యువతులకు గత రెండు లేదా మూడేళ్లలోపు వివాహాలయ్యాయి. వీరంతా ఈ నిబంధన కారణంగా ప్యాకేజ్ నష్టపోతున్నారు. గ్రామ సభల సమయంలో తమకు ప్యాకేజ్ వస్తుందని అధికారులు చెప్పారని, ఇపుడు పేర్లు తొలగించారని వివాహిత యువతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివాహమైనప్పటికీ కొందరి పేర్లు జాబితాలో ఎలా వచ్చాయని ప్రశ్నిస్తున్నారు.

కొందరి పేర్లు ఎలా వచ్చాయి



నాకు వివాహమైంది. గ్రామసభల్లో ప్యాకేజ్ జాబితాలో నాపేరు చదివి వినిపించారు. ఆ తరువాత అధికారులు నాపేరు జాబితా నుంచి తొలగించారు.వివాహమైనందున పేరు తొలగించామని చెబుతున్నారు. వివాహమైన కొందరి పేర్లు ప్యాకేజ్ జాబితాలో ఎలా వచ్చాయి.

– మూలెం రాజకుమారి, మాదాపురం, పోలవరం మండలం

నాపేరు తొలగించారు...



మాది పైడాకులమామిడి గ్రామం. నాకు వివాహమైంది. గ్రామసభల్లో నాపేరు చదివి వినిపించారు. ఆ తరువాత జాబితా నుంచి నాపేరు తొలగించారు. వివాహమైనందున పేరు తొలగించామని చెబుతున్నారు. ఇది అన్యాయం. ఇక్కడ పుట్టి, పెరిగిన వారికి ప్యాకేజ్ లేకుండా చేస్తున్నారు.

– కొవ్వాసు బుచ్చమ్మ, పైడాకులమామిడి, పోలవరం మండలం

అనుమతి లేనిదే జిల్లాను వదిలి వెళ్లొద్దు

మొదటి పేజీ తరువాయి

48 గంటల్లో పరిష్కరించాలని ఆదేశించారు. మీకోసం ద్వారా వచ్చిన, మీ సేవలో వచ్చిన అర్జీలు సెల్ఫీ లేదా వీడియోలో చిత్రీకరించి నమోదు చేయాలని ఆదేశించినా కొన్నిశాఖలు నమోదు చేయడం లేదన్నారు. ఈ పద్ధతి మార్చుకోవాలని కలెక్టర్ సూచించారు.

నూరు శాతం టీకాలు వేయించాల్సిందే

పొంగు, తట్టు వ్యాధి నిరోధక టీకాలు జిల్లాలో 100శాతం పిల్లలకు వేయించాలని జిల్లా వైద్యాధికారి, ఇమ్యునైజేషన్ అధికారులను కలెక్టర్ భాస్కర్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన 3వ జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. జిల్లాలో పల్స్ సర్వే ప్రకారంగా 8లక్షల 36వేల మంది పిల్లలు ఉన్నారని, వారందరికీ సెప్టెంబరు 8వ తారీకు లోపల వైద్యాధికారి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి బాధ్యత వహించి అందరికీ తట్టు, పొంగు నివారణ టీకాలు వేయించాలని, వారి వివరాలన్నీ ఆన్‌లైన్ యాప్‌లో నిర్ణయించిన ప్రొఫార్మాలో పొందు పరచాలని ఆదేశించారు. గతంలో చేసిన నిర్లక్ష్యం ప్రస్తుతం చేయొద్దని సూచించారు. టీకాలు వేయించడంలో విద్యాశాఖ, శిశు సంక్షేమశాఖ, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ, మైనార్టీ శాఖలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎవరు నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇంటింటా సర్వే నిర్వహించండి

స్వచ్ఛభారత్ మిషన్ పథకం ద్వారా జిల్లాను బహిరంగ మలవిసర్జన లేని జిల్లాగా గుర్తించేందుకు ప్రతి గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించాలని ఎంపీడీఓలను ఆదేశించినప్పటికీ ఇప్పటి వరకూ నివేదిక సమర్పించకపోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. బహిరంగ మలవిసర్జన లేని గ్రామాలను గుర్తించి నివేదికను త్వరితగతిన ఎంపీడీఓలు పంపాలని ఆదేశించారు. జిల్లాకు నూతనంగా వచ్చి నివాసం ఉంటున్న కుటుంబాల వివరాలు సేకరించి వారి గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

అంగన్‌వాడీలు కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలి:

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా నిర్వహించేందుకు స్త్రీశిశు సంక్షేమశాఖాధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో స్త్రీశిశు సంక్షేమశాఖ సీడీపీఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి నెలా 31వ తేదీ నాటికి ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ విద్యావతిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ పులిపాటి కోటేశ్వరరావు, జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ ఎంహెచ్ షరీఫ్, డీఆర్ఓ కె.హైమావతి, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ ఇ.శ్రీనివాస్, డ్వామా పీడీ ఎం.వెంకటరమణ, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసు, డీఈఓ ఆర్ఎస్ గంగాభవాని, డీఎస్ఓ షరీఫ్, డీఎం పి.కొండయ్య, డీఎంఅండ్‌హెచ్ఓ కె.కోటేశ్వరి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేట్ వైద్యం.. నిబంధనలు పూజ్యం

- జిల్లాలో సుమారు 600 ఆస్పత్రులు
- ఏటా పెరుగుతున్న సంఖ్య
- ఆదాయమే లక్ష్యంగా ఏర్పాటు
- 40కి పైగా రిజిస్టర్ కాని వైనం
- వైద్యారోగ్య శాఖ తాఖీదులు
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు



తణుకు అర్బన్: జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రులు ఇబ్బడిముబ్బడిగా పుట్టుకొస్తున్నాయి. ఏటా వీటి సంఖ్య పెరగడమే నిదర్శనం. కొందరు సేవా దృక్పథంతో ఆస్పత్రులు ఏర్పాటుచేస్తున్నా మరికొందరు ఖరీదైన ప్రాంతాలు, రోడ్డు రవాణాకు అనుగుణంగా ఉండాలనే ఉద్దేశంతో భారీ అద్దెలకు భవనాలు తీసుకుని వైద్యాన్ని ఖరీదైన వస్తువుగా మారుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే కొందరు వైద్యులు నిబంధనలు పాటించడం లేదని, కనీసం వైద్యారోగ్య అనుమతులు తీసుకోవడం లేదని ఉన్నతాధికారులు దృష్టికి వచ్చింది.

జిల్లాలో 600కు పైగా ఆస్పత్రులు

జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం 600 వరకు ప్రైవేట్ ఆస్పత్రులు ఉన్నాయి. ఏటా వీటి సంఖ్య పెరుగుతున్నా రిజిస్ట్రేషన్ చేయించుకోవడంలో మాత్రం వెనుకాడుతున్నాయని వైద్యాధికారులు చెబుతున్నారు. ఏడాదికి సుమారు 50 వరకు ప్రైవేట్ ఆస్పత్రులు పుట్టుకొస్తున్నాయి. ఏలూరు, భీమవరం, తణుకుతోపాటు ఇతర ప్రాంతాల్లోను కార్పొరేట్ ఆస్పత్రుల తోపాటు సాధారణ ఆస్పత్రులు కూడా కొత్తగా వెలుస్తున్నాయి. ప్రస్తుతం వైద్యాధికారులు ఎన్నో నిబంధనలు విధిస్తున్నా ఇప్పటికీ 40కి పైగా ఆస్పత్రులు ఇంకా రిజిస్ట్రేషన్ చేయించుకోని పరిస్థితి ఉంది. వీటిలో 15 ఆస్పత్రులు రిజిస్ట్రేషన్ కోసం ఇటీవల దరఖాస్తు చేసుకున్నట్టుగా వైద్యాధికారులు చెబుతున్నారు. వాణిజ్యపరంగా, ఆర్థికంగా బలమైన ప్రాంతాలుగా పేర్గాంచిన ఏలూరు, భీమవరం, తణుకు పట్టణాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోని ఆస్పత్రులు సైతం వైద్యసేవలందించేస్తున్నాయి. ప్రైవేట్ ఆస్పత్రి ఏర్పాటుచేసిన మూడు నెలల తర్వాత రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చనే వెసులుబాటు ఉందని వైద్యాధికారులు అంటున్నారు.

నకిలీ డాక్టర్ సంచలనం

ఏడాది క్రితం తణుకులో డాక్టర్ బొల్లినేని శ్రీకాంత్ పేరుతో ప్రభుత్వ ఆస్పత్రి ఎదురుగా ఉన్న వీధిలో నడిపిన హాస్పటల్ వివాదాస్పదం కావడం తెలిసిందే. అసలు వైద్యుడే కాని వ్యక్తి ఏళ్ల తరబడి డాక్టర్‌గా చలామణి కావడం, రోగులకు ఖరీదైన వైద్యసేవలందించడం వైద్యశాఖలో ఉన్న డొల్లతనాన్ని అప్పట్లో బట్టబయలుచేసింది. ఈ వివాదంలో ఆ ఆస్పత్రిని నిర్వహించిన ఒక మెడికల్ దుకాణదారుడు, ల్యాబ్ యజమాని కూడా చట్టం పరిధిలోకి వెళ్లాల్సి రావడం తెలిసిందే. ప్రస్తుతం అదే ప్రాంతంలో ఏడాదిగా ఒక ప్రైవేట్ ఆస్పత్రి రిజిస్ట్రేషన్ కాకుండానే నడుపుతున్నా వైద్యాధికారులు నోటీసులు ఇచ్చి సరిపెట్టడం వారి ఉదాశీనతను తెలియచేస్తోంది. అప్పట్లో వెలుగుచూసిన ఈ వ్యవహారంతో కొందరు వైద్యులు కాని వైద్యులు తణుకు వదిలి దూరంగా పారిపోగా జిల్లావ్యాప్తంగా లేని డిగ్రీలు తగిలించుకుని వైద్యం చేస్తున్న మరికొందరు వైద్యులు తమ ఆస్పత్రిని తెలిపే బోర్డుల్లో ఉన్న తమ డిగ్రీలను సరిచేసుకున్నారు.

జిల్లాలో ఇలా

ఏడాది	ప్రైవేట్ ఆస్పత్రులు
2012-13	360
2013-14	450
2014-15	520
2015-16	560
2016-17	600

నగదు రహితం దూరం

కలెక్టర్ భాస్కర్ ఆదేశాల మేరకు ముఖ్యంగా ఆస్పత్రులన్నీ నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలి. వైద్య సేవల రుసుముల వివరాలు అందరికీ కనిపించేలా డిస్‌ప్లే బోర్డు పెట్టాలి. అయితే వీటిని ప్రైవేట్ వైద్యులు బేఖాతరు చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలను పాటించని యాజమాన్యాల వ్యవహారంలో పట్టించుకునే నాథుడు లేరనే విమర్శలు వస్తున్నాయి. వైద్యాధికారులు నిబంధనలు కఠినతరం చేయకపోవడం కూడా అనుమానాలకు తావిస్తోంది.

భారీగా వసూళ్లు

ప్రభుత్వ ఆస్పత్రుల్లో పూర్తిస్థాయి వసతులు లేవని ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తుంటే కార్డుతో మొదలు, వైద్యపరీక్షలు, మందుల కొనుగోళ్లు, ఐసీయూ రూపంలో రోగుల నుంచి భారీగా గుంజేస్తున్నారు. *– వై.శ్రీహరి, తణుకు*

చర్యలు తీసుకుంటాం



వైద్యారోగ్య శాఖలో రిజిస్టర్ కాని ప్రైవేట్ ఆస్పత్రులను గుర్తించి ఇప్పటికే నోటీసులు ఇచ్చాం. రానున్న రోజుల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడబోం. *– డాక్టర్ డి.కోటేశ్వరి, డీఎంహెచ్ఓ, ఏలూరు*

ఆటోడ్రైవర్‌కు జీవిత ఖైదు

తణుకు: ఉండ్రాజవరం మండలం పాలంగి లో 2014లో జరిగిన హత్య కేసులో తణుకుకి చెందిన ఆటో డ్రైవర్‌కు జీవిత ఖైదు విధిస్తూ సోమవారం న్యాయమూర్తి తీర్పు చెప్పారు. తణుకు సీఐ చింతా రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. పాలంగికి చెందిన బొద్దాని ఆదినారాయణ అలియాస్ బుజ్జి 2014 నవంబర్ 16న తన ఇంటి గుమ్మం వద్ద తీవ్రగాయాలతో పడి ఉన్నాడు. తణుకు ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయడంతోనే తన కుమారుడు మృతి చెందినట్టు తల్లి సీతామహాలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తణుకుకి చెందిన పల్లా వెంకటేష్ అలియాస్ ఆటో వెంకీ, పాలా రామకృష్ణ అనే వ్యక్తులపై అనుమానం వ్యక్తం చేసింది. దీనిపై అప్పట్లో కేసు నమోదైంది. పల్లా వెంకటేష్‌పై చార్జిషీటు దాఖలు చేసి రిమాండ్‌కు పంపారు. కేసు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో తణుకు నాలుగో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జీజీ కేశవరావు నిందితుడికి జీవిత ఖైదు ఖరారు చేసి రూ. 2 వేలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు నెలలు శిక్ష అనుభవించాలని తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ కేఎస్ఎల్ఎన్ ప్రసాద్ వాదించగా సీఐ రాంబాబు, ఉండ్రాజవరం ఎస్సై కె.గంగాధరరావు, కానిస్టేబుల్ జీఎస్ఆర్‌కే పరమహంస సహకరించారు.

డ్వాక్రా సొమ్ములు స్వాహా

- బ్యాంకు మిత్ర చేతివాటం
- కలెక్టర్ ఆదేశాలతో విచారణ

పెరవలి: డ్వాక్రా గ్రూపుల పొదుపు సొమ్ములను బ్యాంకులో జమచేయాల్సి బ్యాంకు మిత్ర చేతివాటంపై బాధితులు లబోదిబోమంటున్నారు. డ్వాక్రా సభ్యుల నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకుని సొమ్ములు స్వాహా చేసిన వైనం పెరవలి మండలం ఉసులుమర్రు గ్రామంలో చోటుచేసుకుంది. దీనిపై బాధిత గ్రూపు సభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఏపీఎం గ్రామంలో విచారణ చేపట్టారు.

ఉసులుమర్రు గ్రామానికి చెందిన చిన్నారి సీఏ, బ్యాంకు మిత్రగా పనిచేస్తోంది. డ్వాక్రా గ్రూపు సభ్యులు ఇచ్చిన పొదుపు, బ్యాంకు లీకేజీ రుణాల సొమ్ములను ఒక్కో నెలా ఒక్కో గ్రూప్ ఖాతాల్లో జమచేయకుండా స్వాహా చేయడం మొదలు పెట్టింది. ఏడాదిగా ఎవరికీ అనుమానం రాకుండా ఖాతాలు నిర్వహించింది. మూడు నెలల క్రితం కుమారి గ్రూప్ సభ్యులు బ్యాంకుకు వెళితే అసలు విషయం బయటపడింది. దీనిపై చిన్నారి సమాధానం చెప్పకపోవడంతో సభ్యులు ఏపీఎంకు, స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. అయినా స్పష్టత రాకపోవడంతో మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ భాస్కర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఆర్‌డీఏ అధికారులు పెరవలి ఏపీఎం ఎ.రామకృష్ణను విచారణాధికారిగా నియమించారు. ఏపీఎం రామకృష్ణ సోమవారం గ్రామంలో విచారణ చేపట్టారు.

ఎన్ని గ్రూప్‌లు.. ఎంత సొమ్ము

ఉసులుమర్రు గ్రామంలో రెండు గ్రామ సమాఖ్యలు ఉండగా ఇందులో ఎస్సీ, బీసీ ఏరియాలోని గ్రామా సమాఖ్యలో 32 సంఘాలు ఉండగా 29 పనిచేస్తున్నాయి. ఈ సంఘాల సభ్యుల నుంచి సుమారు రూ.3 లక్షల వరకు సొమ్ము స్వాహా చేసినట్టు తెలుస్తోంది. ప్రముఖంగా కుమారి, నక్షత్ర, గంగోత్రి, తేజ, రాజేశ్వరి, సోనీ గ్రూపు సభ్యులు బాధితులుగా ఉన్నారు.



లబోదిబోమంటున్న బాధిత మహిళలు

ఏపీఎం విచారణ

ఏపీఎం ఎ.రామకృష్ణ గ్రామంలో విచారణ చేపట్టారు. 29 సంఘాలకు గాను 12 సంఘాల సభ్యులను విచారించారు. ఆయా సంఘాల నుంచి రూ.82 వేలు స్వాహా చేసినట్టు విచారణలో తేలింది. మిగిలిన సంఘాలను విచారిస్తే మరింత మొత్తం బయటపడే అవకాశం ఉంది.

కరెంటు తీగ కాటేసింది

విద్యుదాఘాతంతో కూలీ మృతి



ఘటనా స్థలంలో తాడిపల్లి వీరాస్వామి మృతదేహం

నల్లజర్ల: తెగిపడ్డ విద్యుత్ తీగ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. యర్నగూడెం మదనగోపాల స్వామి ఆలయ భూమిని అనంతపల్లికి చెందిన పోకల నరసింహారావు కౌలుకు చేస్తున్నాడు. సోమవారం ఉదయం అనంతపల్లికి చెందిన వ్యవసాయ కూలీలు తాడిపల్లి వీరాస్వామి, బోడపాటి నారాయణ వరి చేనుకు పురుగు మందు స్ప్రే చేయడానికి వెళ్లారు. వర్షం కారణంగా చెరకు తోటలో కలుపు తీస్తున్నారు. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత మళ్లీ చెరకు తోట పనికి వెళ్లారు. అయితే అప్పటికే తెగిపడ్డ విద్యుత్ తీగపై చూసుకోకుండా అడుగు వేయడంతో బోడపాటి నారాయణ షాక్‌తో గట్టుపై పడ్డాడు. తాడిపల్లి వీరాస్వామి (30) అదే తీగపై పడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలిసిన అనంతపల్లి దళితవాడలో మహిళలు, పిల్లలతో సహా సంఘటనా స్థలానికి తరలివచ్చారు. మృతుని బంధువులు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న దృశ్యాలు కలచివేశాయి. యర్నగూడెం వీఆర్వో అప్పారావు ఫిర్యాదు మేరకు దేవరపల్లి ఎస్సై పి.వాసు కేసు నమోదు చేశారు. ముందుగా అనంతపల్లి పోలీసులు ఇక్కడకు వచ్చినా తమ పరిధి కాకపోవడంతో దేవరపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

ఇసుక గుట్టలు సీజ్



ఇసుక గుట్టలను సీజ్ చేస్తున్న పోలవరం ఆర్ఐ నాగరాజు, వీఆర్వోలు

పోలవరం: అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక గుట్టలను రెవెన్యూ అధికారులు సోమవారం సీజ్ చేసి, హెచ్చరిక బోర్డులు పెట్టారు. మండలంలోని వెంకటాపురం వద్ద నిల్వ ఉంచిన దాదాపు 150 ట్రాక్టర్ల ఇసుకను, ఎన్‌టీఆర్ కాలనీ వెనుక ఇటుక బట్టీల వద్ద నిల్వ ఉంచిన 20 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేశామని పోలవరం ఆర్ఐ ఆర్.నాగరాజు తెలిపారు. ఇసుకను నిల్వ చేసి రాత్రి సమయాల్లో దూరప్రాంతాల నుంచి వచ్చే లారీలకు ఎగుమతి చేస్తున్నారని చెప్పారు. పోలవరం, వీఆర్ఓలు కె.శ్రీనివాస్, కె.రమేష్ పాల్గొన్నారు.

జ్వరంతో వ్యక్తి మృతి

కుక్కునూరు: జ్వరంతో పాటు కామెర్లు సోకడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కుక్కునూరు రామసింగారం కాలనీకి చెందిన మేడిపల్లి కృష్ణ (45) ఏడు రోజులుగా మలేరియాతో బాధపడుతున్నాడు. జ్వరంతో పాటు కామెర్లు రావడంతో పరిస్థితి విషమించి శనివారం రాత్రి మృతిచెందినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. మండల కేంద్రంలో జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.


బైక్‌పై నుంచి పడి యువకుడి దుర్మరణం

యలమంచిలి: యలమంచిలి మండలం కట్టుపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దొడ్డిపట్ల గ్రామానికి చెందిన బోడపాటి సురేష్ (35), వర్ధినీడి పెద్దిరాజు ఆదివారం రాత్రి పాలకొల్లు నుంచి బైక్‌పై దొడ్డిపట్ల వస్తుండగా కట్టుపాలెం వద్ద సైకిల్ అడ్డుగా రావడంతో రోడ్డుపై పడ్డారు. దీంతో సురేష్ అక్కడికక్కడే మృతిచెందగా పెద్దిరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. వీఆర్వో పప్పుల సత్యనారాయణ ఫిర్యాదు మేరకు ఎస్సై బొంతు సురేంద్రకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

సంపూర్ణ ఆరోగ్యానికి.. సీజనల్ పండ్లు

భీమడోలు :



కాలానుగుణంగా లభించే పండ్లను తింటుంటాం. కానీ ఏ కాలంలో ఏ పండ్లను తింటే శరీరానికి ఎటువంటి ఉపయోగమో తెలుసుకుంటే మంచిది. అసలే ఎండలు మండిపోతున్నాయి. వాతావరణంలో మార్పుల వల్ల వర్షాకాలం కూడా వేసవిని తలపిస్తోంది. దీంతో శరీరం నుంచి చెమట ద్వారా ఎక్కువగా లవణాలు బయటకు పోతాయి. మళ్లీ వాటిని శరీరానికి అందించాలంటే ఏ రకమైన పండ్లను తినాలో తెలుసుకోవాలి. ప్రతి వంద గ్రాముల పండ్లు తీసుకుంటే అందులో ఉండే కార్బోహైడ్రేట్లు, విటమిన్ల శాతం పరిగణనలోకి తీసుకుంటారు. ఏ పండ్లల్లో ఏమేమి ఎంతెంత ఉన్నాయో తెలుసుకుందాం.

పుచ్చకాయ

నీరు 96 గ్రాములు, కాల్షియం 11 గ్రాములు, ఫాస్ఫరస్ 12 మిల్లీ గ్రాములు, ఐరన్ 8 మిల్లీ గ్రాములు. ఇది రక్తహీనతను తగ్గించటంలో సైనసైటిస్ నివారణకు తోడ్పడుతుంది.

ఆపిల్

100 గ్రాముల మొత్తంలో 50 కేలరీల శక్తి ఉంటుంది. కొవ్వు 0.2 గ్రాములు, కొలస్ట్రాల్ 0 మిల్లీ గ్రాములు, సోడియం మిల్లీగ్రామ్, పొటాషియం 107 మిల్లీగ్రాముల్లో 3 శాతం, కొవ్వు పదార్థాలు ఒక మిల్లీ గ్రాములో నాలుగు శాతం, షుగర్ 10 గ్రాముల్లో ప్రొటీన్ 4 శాతం, విటమిన్లు ఏ ఒక శాతం, సీ 7 శాతం, మెగ్నీషియం ఒక శాతం లభిస్తాయి.

దానిమ్మ

వంద గ్రాముల్లో 83 కేలరీల శక్తి, మొత్తం కొవ్వు 1.3 గ్రాములు, కార్బోహైడ్రేట్స్ 17 గ్రాములు, ప్రోటీన్ 1.7 గ్రాములు, మొత్తం కొవ్వు 1.2 గ్రాముల్లో ఒక శాతం, కొలస్ట్రాల్ మిల్లీగ్రాములో 0 శాతం, సోడియం 3 మిల్లీ గ్రాముల్లో 0 శాతం, సోడియం 3 గ్రాముల్లో 0 శాతం, పొటాషియం 236 మిల్లీ గ్రాముల్లో 6 శాతం మొత్తం కార్బోహైడ్రేట్స్ 198 గ్రాముల్లో 6 శాతం, విటమిన్లు సి 17, బీ 6.5 శాతం, మెగ్నీషియం 3 శాతం.

మామిడి

నీరు 31 గ్రాములు. ఖనిజ లవణాలు 0.4 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 17 గ్రాములు, కాల్షియం 14 గ్రాములు. ఫాస్ఫరస్ 16 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 2,743 మైక్రోగ్రాములు, శక్తి 74 కేలరీలు, విటమిన్ సి 10 మిల్లీ గ్రాములు ఉంటాయి. ఇది రేచీకటి నివారణకు, రోగ నిరోధక శక్తిని పెంచేందుకు తోడ్పడుతుంది. అంతేకాకుండా జలుబును ఎదుర్కొనేందుకు తోడ్పడుతుంది.

నిమ్మ

నీరు 85 గ్రాములు, కాల్షియం 90 గ్రాములు, ఫాస్ఫరస్ 20 మిల్లీ గ్రాములు, విటమిన్ సి 63 మిల్లీ గ్రాములు, శక్తి 59 కేలరీలు ఉంటాయి. ఇది నిరోధక శక్తి పెంపొందడానికి జలుబు, విటమిన్ సీ తగ్గినప్పుడు వచ్చేది స్కర్వీ వ్యాధి నివారణకు ఉపయోగపడుతుంది.

జామ

నీరు 82 గ్రాములు. కార్బోహైడ్రేట్లు 11 గ్రాములు, కాల్షియం 10 గ్రాములు, ఫాస్ఫరస్ 28 మిల్లీ గ్రాములు, విటమిన్ సీ 212 మిల్లీ గ్రాములు, శక్తి 51 కేలరీలు లభిస్తుంది. ఇది కొలెస్ట్రాల్‌ను యూరిక్ యాసిడ్ గాఢతను తగ్గించడంలోను తోడ్పడుతుంది. దంతాల్ని పరిరక్షిస్తుంది.

బొప్పాయి

నీరు 91 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 8 గ్రాములు, కాల్షియం 17 గ్రాములు, ఫాస్ఫరస్ 13 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 666 మైక్రోగ్రాములు, విటమిన్ 57 మిల్లీ గ్రాములు, శక్తి 32 కేలరీలు ఉంటాయి. వ్యాధినిరోధక శక్తి పెంచడానికి, ప్రోటీనులు సులభంగా జీర్ణం కావడానికి సుఖ విరోచనానికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

కొబ్బరి నీరు

నీరు 94 గ్రాములు, కాల్షియం 24 గ్రాములు, ఫాస్ఫరస్ 10 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 15 మైక్రో గ్రాములు, శక్తి 24 కేలరీలు ఉంటాయి. ఎసిడిటీ, కలరా, జీర్ణసంబంధమైన వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుంది.

చెరుకు రసం

నీరు 90 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 10 గ్రాములు, కాల్షియం 10 గ్రాములు, ఫాస్ఫరస్ 10 మిల్లీ గ్రాములు, శక్తి 39 కేలరీలుంటాయి. ఎముకల బలానికి రీహైడ్రేషన్ ప్రక్రియలో ఉపయోగపడుతుంది.

బత్తాయి

నీరు 90, కార్బోహైడ్రేట్లు 11, కాల్షియం 26, ఫాస్ఫరస్ 20 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 1,104 మిల్లీ గ్రాములు, విటమిన్ సీ 30 మిల్లీగ్రాములు, శక్తి 50 కేలరీలు లభిస్తుంది. ఇది రోగ నిరోధక శక్తి పెరుగుదలకు, కొలెస్ట్రాల్ తగ్గించేవారు, క్యాన్సర్ నుంచి రక్షణకు తోడ్పడుతుంది.

అరటి

నీరు 70, కార్బోహైడ్రేట్లు 27, కాల్షియం 17 గ్రాములు, ఫాస్ఫరస్ 36 మైక్రో గ్రాములు, కెరోటిన్ 78 మైక్రో గ్రాములు, శక్తి 116 కేలరీలు లభిస్తాయి. ఇది జీర్ణ సంబంధమైన వ్యాధులు, మలబద్ధకం, రక్తహీనత, ఆర్థరైటిస్ నివారణకు తోడ్పడుతుంది.

సపోటా

నీరు 75, కార్బోహైడ్రేట్లు 22, కాల్షియం 28, ఫాస్ఫరస్ 27 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 97 మైక్రోగ్రాములు, పీచు పదార్థం 3 గ్రాములు, విటమిన్ సీ 6 మిల్లీ గ్రాములు, శక్తి 98 కేలరీలు లభిస్తాయి. ఇది జీర్ణశక్తికి, మలబద్ధక నివారణకు, ఎముకల పటిష్టానికి, కంటి ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది.

సంపూర్ణ ఆరోగ్యానికి సీజనల్ పండ్లు దోహదం



సీజనల్‌గా లభించే పండ్లు సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడతాయి. ప్రస్తుతం వాతారణం మార్పుల వల్ల శరీరంలోని పోషకాలు చెమట, ఇతర రూపాల్లో పోతాయి. వాటిని పునరుత్పత్తిని పొందేందుకు కాలానుగుణమైన పళ్లు ఎంతో సహకారంగా ఉంటాయి. వీటిని భుజించడం ద్వారా శరీరంలోని విటమిన్లు, కార్బోహైడ్రేట్లు సమతూకంగా ఉంటాయి. దీంతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారు.

– వైవీ లక్ష్మణరావు,
ఆరోగ్య విస్తరణాధికారి, పీహెచ్‌సీ, పూళ్ల

ఏలూరు వాతావరణం

గరిష్టం : 29.7 | కనిష్టం : 25.6

నేడు : పిల్ల గాలులు వీస్తాయి. ఓ మోస్తరు వేడి ఉక్కపోత. ఉదయం, సాయంత్రం, రాత్రి వాతావరణం ఆహ్లాదం. ఆకాశం మేఘావృతం. గరిష్టం 32 డి.సె. కనిష్టం 25 డి.సె.

రేపు : ఓ మోస్తరు గాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతం. పగలు వేడి, ఉక్కపోత. ఉదయం కూడా ఓ మోస్తరు వేడి వాతావరణం. గరిష్టం 31 డి.సె. కనిష్టం 26 డి.సె.

గురువారం : కొన్ని ప్రాంతాల్లో వర్షం పడే అవకాశం ఉంది. పిల్ల గాలులు వీయవచ్చు. పగలు వేడి, ఉక్కపోత. ఆకాశం మేఘావృతం. గరిష్టం 31 డి.సె. కనిష్టం 25 డి.సె.

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

బులియన్ నరసాపురం

24 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.29,670

22 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.27,740

వెండి కిలో ధర రూ.39,530

బుల్లితెర

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

రైల్వే సమాచారం

కొవ్వూరు రూరల్

కొవ్వూరు నుంచి విజయవాడ వెళ్లే రైళ్ల వివరాలు

నంబర్	పేరు	సమయం
52272	రాయగడ–విజయవాడ పాసింజర్	01–39
17479	పూరీ–తిరుపతి	03.39
67262	రాజమండ్రి–విజయవాడ	04.03
07978	రాజమండ్రి–రాయనపాడు(పుష్కర్ స్పెషల్)	04.30
57232	కాకినాడ పోర్ట్–విజయవాడ	06.28
57258	కాకినాడ పోర్ట్–తిరుపతి	09.33
17240	సింహాద్రి ఎక్స్‌ప్రెస్	10.53
57226	విశాఖ–విజయవాడ	13.57
17644	సర్కార్ ఎక్స్‌ప్రెస్	16.02
17488	తిరుమల	17.33
67299	రాజమండ్రి–విజయవాడ	17.45
12737	గౌతమి ఎక్స్‌ప్రెస్	21.53
07939	రాజమండ్రి–తిరుపతి(పుష్కర్ స్పెషల్	22.12

విశాఖపట్నం వైపు....

57271	రాయగడ	00–30
57264	నర్సపూర్–విశాఖ	02.06
17738	గౌతమి	05.20
17487	తిరుమల ఎక్స్‌ప్రెస్	05.33
67300	విజయవాడ–రాజమండ్రి	08.40
57225	విజయవాడ–విశాఖ	11.51
17239	సింహాద్రి	12.48
57321	భీమవరం–రాజమండ్రి	16.35
57257	తిరుపతి–కాకినాడ	17.50
57231	విజయవాడ–కాకినాడ	20.14
67261	విజయవాడ–రాజమండ్రి	21.35
77241	భీమవరం–రాజమండ్రి	22.50
12480	తిరుపతి–పూరీ	23.27



రిపోర్టర్ల ఫోన్ నంబర్లు : ఆచంట - జేఎం మోహన్, 97053 46806, పెనుగొండ - జి. శ్రీనివాసరావు, 97054 01918, పెనుమంట్ర - ఎస్. జయ రామకృష్ణ, 99081 63555, పోడూరు - బి.చిట్టిబాబు, 73309 35849

‘మరుగు’ నిర్వహణ అధ్వానం

- కమ్యూనిటీ సెప్టిక్ లెట్రిన్‌ల నిర్వహణ పట్టించుకోని పంచాయతీలు
- మహిళలకు అవస్థలు



పెనుమంచిలి కంచివారిపాలెంలో నిరుపయోగంగా సీఎస్ఎల్



వల్లూరు శీలంవారిపాలెంలో ఇలా..

ఆచంట :

చుట్టూ పిచ్చిమొక్కలు.. ఊడిన తలుపులు.. పరిసరాలు అధ్వానం.. కొర వడిన నీరు, విద్యుత్ వసతులు.. ఇదీ ఆచంట మండలంలోని కమ్యూనిటీ సెప్టిక్ లెట్రిన్ (సీఎస్ఎల్)ల దుస్థితి. సీఎస్ఎల్ అధ్వానంగా మారినా పట్టించు కునే నాథుడు లేడని మహిళలు ఆవేదన చెందుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో పరిసరాల్లో పారిశుధ్యం మరింత క్షీణిం చిందని వాపోతున్నారు. మండలంలో 78 సీఎస్ఎల్‌లు ఉన్నాయి. వీటిలో ఆచంట పంచాయతీ పరిధిలో 14, ఎ.వే మవరంలో 12, కందరవల్లిలో 3. కొడ మంచిలిలో 13, పెనుమంచిలిలో 10, పెదమల్లంలో ఒకటి, శేషమ్మచెరువులో 3, వల్లూరులో 13, కరుగోరుమిల్లిలో 5, కోడేరులో 2, భీమలాపురంలో 2 నిర్మిం చారు. ఒకటి అరా మినహా 90శాతం పైగా సీఎస్ఎల్‌లు అధ్వానంగా ఉన్నా యి. పరిసరాల చుట్టూ చెత్త, పిచ్చిమొక్క లు, అపరిశుభ్ర వాతావరణం ఏర్పడ టంతో మహిళలు సీఎస్ఎల్స్ వద్దకు వెళ్ల లేని పరిస్థితి ఏర్పడింది. వీటికి తోడు సరైన రోడ్డు, విద్యుత్ సౌకర్యం లేక మహి ళలకు మరిన్ని ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామాల్లో సీఎస్ఎల్స్ వద్ద ఏర్పాటు చేసిన చేతి పంపులు అలంకార ప్రాయంగా మారాయి. వీటిలో కొన్ని పంపు హెడ్‌లు చోరీకి గురికాగా మారికొన్ని పాడైపోయి చాలా నెలలు అవుతున్నా మరమ్మతులు చేయించటం లేదు. గ్రామ పంచాయతీలు సీఎస్ఎల్స్ నిర్వహణను పట్టించుకోవడం మానేశా యని వాపోతున్నారు. అయోధ్యలంకలో అయితే ఒక్క సీఎస్ ఎల్ కూడా కట్టించ లేదు. పెనుమంచిలి పంచాయతీ కంచివారిపాలెంలో సీఎస్ ఎల్ వద్ద చేతి పంపు ఆలంకారప్రాయంగా మారింది. ఆచంట పంచాయతీ ముత్యాలమ్మ చెరువు, చినపేటల్లో సీఎస్ఎల్స్ నిర్వహ ణ అధ్వానంగా ఉన్నాయి. ఆచంట వేమ వరం పసలపేట, పెదపేటకు వెళ్లే రహ దారిలో సీఎస్ఎల్ పరిసరాలు అపరిశు భ్రంగా ఉన్నాయి. పెదమల్లంలో నిర్మిం చిన ఏకైక సీఎస్ఎల్ నీటి వసతి లేక నిరు పయోగంగా మారింది. కోడేరు, భీమ లాపురం, కరుగోరుమిల్లి, ఆచంట, కొడ మంచిలి గ్రామాలలో అదనపు సీఎస్ఎల్స్ ఏర్పాటు చేయాలని అక్కడి ప్రజలు కోరుతున్నా ప్రభుత్వం పట్టించు కోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సీఎస్ఎల్‌ల నిర్వహణను మెరుగుపర్చాలని, ఆయా గ్రామాల్లో అదనపు సీఎస్ఎల్స్ నిర్మాణం చేప ట్టాలని కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం.. ఎంపీడీఓ

సీఎస్ఎల్స్ నిర్వహణ సక్రమంగా చేపట్టని సంబంధిత అధికారులపై చర్యలు తీసు కుంటామని ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు హెచ్చరించారు. పరిసరాలు శుభ్రంగానూ, నీటి వసతితోపాటు, విద్యుత్ సౌకర్యంలేని చోట సమస్యలు పరిష్క రిస్తామని అన్నారు.

అతిథి అధ్యాపక పోస్టు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

పాలకొల్లు టౌన్ : పాలకొల్లులోని కోకోనట్ మర్చంట్స్ ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో బోటనీ పాఠ్యాంశం బోధించడానికి 2017–18 విద్యా సంవత్సరానికి గాను అతిథి అధ్యాపక పోస్టు నియామకానికి దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.నాగవేణి తెలిపారు. ఎంఎస్సీ బోటనీలో కనీసం 50శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్లతో సెప్టెంబర్ 4 ఉదయం 11గంటలకు కళాశాలకు హాజరు కావాలన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఉంద టుందని పేర్కొన్నారు.

మద్యం దుకాణం ఏర్పాటును నిలువరించండి

పెనుమంట్ర : పోలమూరు గ్రామంలో మద్యం దుకాణం ఏర్పాటుకు చేస్తున్న సన్నాహాలను నిలువరించాలని సోమవారం తహసీల్దారు కార్యాల యంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. స్థానిక కేపీఆర్ కాలనీలో మద్యం దుకాణం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాలనీ సమీపంలో ఎస్సీ బాలుర వసతి గృహం, అట్టల ఫ్యాక్టరీ ఉన్నాయని, నిత్యం అనేక మంది మహిళలు ఫ్యాక్టరీకి పని నిమిత్తం వస్తుంటారని వివరించారు. సమీపంలో క్రీస్తు ప్రార్థన మందిరం కూడా ఉందని, ఈ నేపథ్యంలో ఇక్కడ బ్రాందిషాపు ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని కోరారు. సిండికేట్లు బలవంతంగా షాపు ఏర్పాటు చేస్తే సహించేది లేదని కాలనీ వాసులు హెచ్చరించారు.

నేడు పంచాయతీ అత్యవసర సమావేశం

విగ్రహాల పునఃప్రతిష్ఠ అంశం ప్రధాన అజెండా

పెనుగొండ: పెనుగొండ పంచాయతీ పాలకవర్గ అత్యవసర సమావేశం మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్టు గ్రామ కార్య దర్శి జీవీవీ సత్యనారాయణ తెలిపారు. సర్పంచ్ యాదాల ఆశాజ్యోతి అధ్యక్షతన జరుగుతుందని పేర్కొన్నారు. విగ్రహాల పునఃప్రతిష్ఠపై మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడ్డం చంద్రరావుతోపాటు మీకోసంలో వచ్చిన దర ఖాస్తుల మేరకు అత్యవసర సమావేశం నిర్వహించను న్నట్టు చెప్పారు. వార్డు సభ్యులు, అధికారులు అందరూ హాజరుకావాలని కోరారు.

దాతల సహకారం తోడైతే మరింత ప్రగతి

ఆచంట : దాతల సహకారం ఉంటే ప్రభుత్వ పాఠశా లలు మరింత ప్రగతి సాధిస్తాయని విద్యా శాఖ మండల అధికారి షేక్ సాగన్‌సాహెబ్ అన్నారు. సోమవారం పెదమల్లం, మదనగూడెం, అనగార లంక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లోని సుమారు 150 మంది విద్యార్థులకు పెదమల్లంకు చెందిన యడ్ల మారియ్య బూట్లు, సాక్సులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంఈవో మాట్లాడారు. మారియ్య ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని కస్టమ్స్ డిపార్టుమెంటులో పనిచేస్తూ విశాఖ పట్టణంలో స్థిరపడినా చదువుకున్న పాఠశాలను మర్చిపోలేదన్నారు. కొన్నేళ్లుగా విద్యార్థులకు తన వంతు సాయం అందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచితంగా పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం ఉన్నాయని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. మారియ్య మాట్లాడుతూ భవిష్యత్‌లో కూడా గ్రామా నికి, పాఠశాలలకు తనవంతు సాయం అందిస్తానని అన్నారు. పెదమల్లం పాఠశాల ప్రధానోపాధ్యా యుడు నిరంజన్, ఎస్ఎంసీ చైర్మన్ దిరిశాల వెంక టనారాయణ, ఉప సర్పంచ్ దిరిశాల మాచిరాజు, దివి రాంబాబు పాల్గొన్నారు.



పెదమల్లంలో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఇరుకు కల్వర్టుతో ఇక్కట్లు

శిథిలమైన రెయిలింగ్‌తో ప్రమాదాలు

ఆచంట : ఆచంట–శేషమ్మ చెరువు ఆర్ అండ్ బీ రహదారిలో శేషమ్మచెరువు సమీపంలోని పంట కాలువపై నిర్మించిన ఇరుకు కల్వర్టు శిథిలావస్థకు చేరుకుంది. కల్వర్టు మీదుగా ఆచంట, పెనుగొండ మండలాలకు చెందిన ప్రయాణికులు నిత్యం ప్రయాణిస్తుంటారు. రెండున్నర దశాబ్దాల కిత్రం నిర్మించిన కల్వర్టుకు ఇరు వైపులా రెయిలింగ్ దెబ్బతినడంతో ఇక్కడ తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రధానంగా రాత్రి పూట ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. చీకట్లో ప్రయాణికులు పంట కాలువలోకి బోల్తా పడి గాయాల పాలవుతున్నారు. రహదారి నిర్మాణం సంద ర్భంలో రోడ్డు ఎత్తు రెండు అడుగుల మేర పెరగడంతో కల్వర్టు పల్లమైంది. చినకుపడితే వర్షం నీరు కల ్వర్టుపై నిలిచిపోతోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అప్పట్లో కల్వర్టు లారీలు వంటి వాహనాలు తిరిగేందుకు వీలుగా నిర్మించకపో వడంతో ప్రధానంగా రైతులు పండించిన పంట ఉత్ప త్తులు లారీల్లో తరలించడానికి వీలుపడడం లేదు. కేవ లం ట్రాక్టర్లపైనే తరలించుకోవడం ఇబ్బందిగా మారిందని రైతులు వాపోతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి శిథిలావస్థకు చేరిన కల ్వర్టును తొలగించి కొత్త కల్వర్టు నిర్మించాలని ప్రయా ణికులు, రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



శేషమ్మ చెరువు గ్రామంలో ఇరుకు కల్వర్టు.. దెబ్బతిన్న రెయిలింగ్

BIRTHDAY GREETINGS

నమ్మిన వంశాంకురానికి
జన్మదిన శుభాకాంక్షలు



చి॥ నమ్మిన సందీప్‌గోపాల్

నమ్మిన వారి కలల పంట...!
నువ్వు పంచాలి ఆప్యాయతానురాగాలు...
నమ్మినోళ్ళ ప్రతీ ఇంట...!
ఇంతింతై... వటుడింతై అన్న నానుడిగా
అంచెలంచెలుగా నువ్వెదగాలి ప్రతిచోటా...!
అని మనసారా కోరుతూ...!

నాన్నమ్మ - తాతయ్య :
(లేటు) వేణుగోపాల్ - లక్ష్మీకుమారి

అమ్మమ్మ - తాతయ్య :
యడ్ల అక్కయ్య - రాజేశ్వరి

అమ్మ - నాన్న :
నాగార్జున - శివదుర్గ

మేనత్తలు - మేనమామయ్యలు :
పొలిమాటి లావణ్య, రవికుమార్
యడ్ల శ్రీను, నమ్మిన కావ్యాంజలి

బాబాయిలు :
హరీష్ సాయి, శేషు, మనోజ్



■ **D.Ed SEATS** కలవు LAST CHANCE D.Ed పాతబ్యాచ్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు.అతి తక్కువ (కౌన్సిలింగ్ ఫీజ్) వివరాలకు M.V.R D.Ed కాలేజ్-అత్తిలి Contact : 94410 92044, 99086 60445. [P-856061]

■ **Complete B.Tech, Diploma,** D/B Pharm, Any Degree, P.G., Ph.D., L.L.B., Inter, 10th in 6 months only, VJA. 9014122266 [B-581148]

■ **A.U. ద్వారా B.A.,/B.Com.,/B.Sc.,(All)** వన్ సిట్టింగ్ **(Disc.)**. ఏ విద్యార్హత లేకుండా B.A/ B.Com / B.Sc ఎంట్రన్స్. 100% పాస్ గ్యారంటీ కోచింగ్ అండ్ గైడెన్స్. M.A./M.Com/M.Sc **(All)** & **MBA** డైరెక్ట్ 10th & ఇంటర్ వన్‌సిట్టింగ్. గత 27సం॥లుగా 100% ఫలితాలు. మోడ్రన్, తాడేపల్లిగూడెం. : 98482 28758, 83097 36046. [P-26]



PLOT FOR SALE

■ **పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం** దగ్గరలో కె.యన్.రోడ్ పక్కన 2600 చ॥గ స్థలం అమ్మకమునకు కలదు సంప్రదించండి: 99085 27427, 79895 46672. [P- 856154]

■ **విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/–, 8200/– మీ సొంతం. ✆ 92464 60822 [B-359]



GOLD FINANCE

■ **బ్యాంకులు/సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొబడును. సంప్రదించండి : 96039 41444. [P-856311]

■ **బంగారం బ్యాంకులో, ప్రైవేట్ సంస్థలో** తాకట్టులో ఉన్నటువంటి బంగారాన్ని విడిపించి అధిక రేటుకు కొనబడును. స్పాట్ క్యాష్, నో చార్జీస్ సంప్రదించండి : 87906 24566. [P-856318]

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

BUSINESS OFFER

■ **Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు** సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ **రూ.75000/– లకే పేపర్ ప్లేట్స్ మిషన్లు కలవు.** రా మెటిరియల్ సప్లై చేస్తాం. గవర్నమెంట్ రిజిష్టర్డ్ కంపెనీ. సంప్ర॥ 97014 10924. [R-212]

జ్యోతిష్యం

■ కుటుంబ , గృహ వాస్తు , సంతాన, వివాహ, ఉద్యోగము ,కోర్టు, ఆరోగ్య, కుటుంబంలో ఇబ్బందులు మొ॥న విషయాలు చెప్పబడును పై బాగు చేతల గురించి చూడబడును.ఇంటికి వచ్చి చెప్పబడును.శ్రీ కృష్ణ శాస్త్రి సిద్ధాంతి79972 77884. [P-872971]

WEIGHT LOSS

■ **5 వారాలలో డైట్ లేకుండా 8–10 KG** ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14276]



■ **సూర్య హాస్పటల్:** కొప్పాక (ఏలూరు నుండి 7కి॥మి) నందు పనిచేయుటకు ANM , GNM , B.Sc నర్సులు(F), DMLT , MLT ల్యాబ్ టెక్నీషియన్ & X-ray టెక్నిషియన్ కావలెను.వసతి కలదు.సంప్ర॥:94905 20771. [P- 856206]

■ **భీమవరం నందు చిన్న కిరాణాషాపులో** పని చేయుటకు అనుభవం గల వర్కర్ కావలెను.జీతం:6000పై/అనుభవం లేని వార్కి కూడా ప్రాధాన్యత.జీతం:5000 పై కలదు.టైమ్ 9.00 టు 8.30 సంప్రదించండి : 98498 87842. [P- 2713]

■ **SBI Life Insurence** లో Insurence Advisor గా చేరండి. Attractive Commissions , Extra Benefits తో పాటు Salaried Employee గా పదోన్నతి పొందె అవకాశం.సంప్రదించండి: 77993 18999. [P- 856040]

■ **10th, ఇంటర్, ఆపైన చదివిన వారికి** MNC కంపెనీలో జాబ్స్ (Males) Age : 18-26 నెలకు మంచి సంపాదన. రూం, ఫుడ్ ఫ్రీ. ✆ 74166 37956 [B-0063]

■ **Hyd. లోని MMC హెల్త్‌కేర్ నందు పనిచేయుటకు** ఆయాలు, నర్సులు, వార్డ్ బాయ్స్ కావలెను. జీ: 8–12వేలు. రూం+ భోజనం ఫ్రీ. సంప్ర: RTC కాలనీ, తిరుమలగిరి, Hyd. 9000638842. [HA-9242]

■ **ఇండియన్ ఆర్మీ, నేవీ, BSF, CRPF, సివిల్, రైల్వే** పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

■ **వైజాగ్, ఋషికొండ బీచ్ దగ్గర నూతనంగా పెట్టబోయే** హోటల్‌లో పనిచేయుటకు రాజుల మాంసాహార వంటకాలు రుచికరంగా చేయగలిగిన వంటవాళ్ళు కావలెను. వివరాలకు సంప్రదించండి: 80087 67555. [R-260]

■ **భీమవరంలో పనిచేయుటకు సెక్యూరిటీ** సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, 8గం॥ డ్యూటీ, PF, ESI సంప్ర: ఫస్ట్ గార్డ్ సెక్యూరిటీ కంపెనీ, ✆ 9949165747, 9985158555. [B-599105]

■ **Wanted Marketing Executive** to work in reputed Industrial Spares shop. No experience needed. should be willing to travel East & West Godavari Dists. Contact with photo. Sree Rama mill stores, opp : Hotel Challa Residency, T. Nagar, RJY [R-860108]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలిం చిన పిదప ప్రతి స్పందించాల్సింది గా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాడి-పంట

కోకోలో కొమ్మ కత్తిరింపులు తప్పనిసరి

- చర్యలు చేపట్టేందుకు ఇదే సరైన సమయం
- కోకో సాగులో జిల్లాదే అగ్ర స్థానం
- రైతులకు సూచనలు చేసిన ఉద్యానశాఖాధికారి లక్‌పతి



కొమ్మల కత్తిరింపును రైతులకు ప్రయోగాత్మకంగా చూపుతున్న దృశ్యం (అంతరచిత్రం) లక్‌పతి, ఉద్యానశాఖాధికారి, నల్లజర్ల

నల్లజర్ల : దేశంలో కేరళ తర్వాత కోకోను అత్యధికంగా సాగు చేస్తోంది మన రాష్ట్రమేనని ఉద్యాన శాఖాధికారి జి.లక్‌పతి తెలిపారు. కోకో సాగులో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో ఉందని చెప్పారు. కొబ్బరి, ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటగా అరటి తర్వాత కోకోను రైతులు అత్యధికంగా సాగుచేస్తున్నారన్నారు. కోకోలో మంచి దిగుబడులు సాధించాలంటే కొమ్మ కత్తిరింపు(ప్రూనింగ్) తప్పనిసరి అని పేర్కొన్నారు. కొమ్మ కత్తిరింపులకు ఇదే మంచితరుణమన్నారు. కోకో పంట ఎక్కువ ఉష్ణోగ్రతలను తట్టుకోలేక పోవడం వల్లే ఆయిల్‌పామ్, కొబ్బరి తోటల్లో అంతరపంటగా మాత్రమే సాగుచేయాలని వివరించారు.

రైతులకు సూచనలు

కోకో మొక్క కింది భాగంలో కొమ్మ కత్తిరింపు తప్పనిసరిగా చేపట్టాలన్నారు. అంతర పంటగా సాగుచేస్తున్న దృష్ట్యా కొమ్మల వ్యాప్తిని నియంత్రించడంతో పాటు చెట్టుకు నిర్ధిష్టమైన గొడుగు ఆకారాన్ని తీసుకురావాలని వివరించారు. లేకుంటే కోకో చెట్లు కొబ్బరి చెట్ల కంటే ఎత్తు పెరిగే అవకాశం ఉండటంతో సాగులో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. మొక్క చిన్నప్పటి నుంచి కాండం వద్ద పెరిగే కొమ్మలను జాగ్రత్తగా కత్తిరించాలని సూచించారు. చెట్టు 1.5 నుంచి 2 మీటర్ల ఎత్తు పెరిగే వరకు ప్రూనింగ్ (కొమ్మల కత్తిరింపు) చేస్తూనే ఉండాలన్నారు. అదే ఎత్తులో కాండం నుంచి నలువైపులా కొమ్మలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రూనింగ్ చేసిన ఆరోగ్యవంతమైన చెట్టు గొడుగు ఆకారంలోకి వస్తుందని చెప్పారు. ఇలా చేయడం వల్ల సాగుకు అవసరమైన యాజమాన్య పద్ధతులు పాటించేందుకు వీలుంటుందని వివరించారు. ఇలా గొడుకు ఆకారం ఏర్పడ్డ తర్వాత కూడా వర్షాకాలంలో కోకో చెట్ల కొమ్మ కత్తిరింపులు చేపట్టాలని తెలిపారు.

ప్రూనింగ్‌తో లాభాలు

- కొమ్మ కత్తిరింపుల వల్ల కోకో చెట్ల కాండంపై సూర్యరశ్మి బాగా పడటంతో పాటు గాలి ప్రసరణ ఎక్కవగా జరిగి కోకో ఫ్లవరింగ్‌కు(పువ్వులు ఎక్కువగా పూయడం) అవకాశం ఉంటుంది.
- పువ్వులు నిలబడి కాయలు ఎక్కువగా కాస్తాయి.
- చెట్టు నుంచి కాయలు సులువుగా సేకరించవచ్చు.
- కత్తిరింపు సమయంలో తెగులు సోకిన, అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలను తొలగించవచ్చు. దీనివల్ల చెట్టు ధృఢంగా పెరగడంతో పాటు వ్యాధులు, తెగుళ్లు సోకే అవకాశం తక్కువగా ఉంటుంది.
- కొమ్మలు కత్తిరించడం వల్ల కొబ్బరి తోటల్లో దుక్కుదున్నే సమయంలో ఎటువంటి ఇబ్బందీ ఉండదు. ఎండిపోయిన కొమ్మల కత్తిరింపు ద్వారా చెట్లపై చీమల గూడులు, ఎలుకలు, ఉడుతలు నష్టపర్చే కాయలను తీసేయవచ్చు
- కొమ్మ కత్తిరింపుల సమయంలో కాండం దెబ్బతినకుండా చూడాలి.
- పూత దశ మొదలైన తర్వాత కాయలు కోసే వరకు కత్తిరింపు చేపట్టకూడదు.
- దిగుబడి పూర్తయిన తర్వాత ఆగస్టు, సెప్టెంబర్‌లలో ప్రూనింగ్ చేస్తే మంచింది.
- కత్తిరించిన కొమ్మల చివర బోర్డోపేస్ట్ రాయాలి.

• ఆదిలోనే హంసపాదు

అమృతం... ఆలస్యం

- భీమవరంలో పనులకు బ్రేక్
- తాడేపల్లిగూడెంలో ప్రారంభం కాని వైనం
- రూ.67.15 కోట్లతో ప్రాజెక్టులు
- తాగునీటికి ప్రాధాన్యం

భీమవరం టౌన్:

జిల్లాలో అమృత్ పథకం పనులు ఆశాజనకంగా కనిపించడం లేదు. పట్టణాల్లో పౌర సేవల అభివృద్ధి కల్పన లక్ష్యంగా 2015 జనవరిలో ప్రధాని నరేంద్రమోదీ అమృత్ పథకాన్ని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 30 మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలకు పథకంలో అవకాశం కల్పించారు. జిల్లాలో ఏలూరు నగరపాలక సంస్థ, భీమవరం, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలకు స్థానం దక్కింది. ఈమేరకు గతేడాది ఆయా మున్సిపాలిటీలు అమృత్ శిలాఫలకాలను ఆవిష్కరించాయి. పనుల ప్రతిపాదనలు, సాంకేతిక అనుమతుల మంజూరు, టెండర్ల ఆమోదం ప్రక్రియ అనంతరం ఈ ఏడాది పనులకు శ్రీకారం చుట్టారు. జిల్లాలోని భీమవరంలో ఇటీవల ప్రారంభించి ఆర్అండ్‌బీ రోడ్డు తవ్వకాలపై అభ్యంతరంతో తాగునీటి పైప్‌లైన్ పనులు నిలిచిపోయాయి. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో గ్రౌండ్ స్థాయిలో ప్రాజెక్ట్ సిద్ధం చేసుకోగా మరో రెండు, మూడు రోజుల్లో ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఏలూరులో మాత్రమే పనులు ఆశాజనకంగా ఉన్నాయి. జిల్లాలోని మూడు పట్టణాలకు అమృత్ పథకంలో భాగంగా రూ.67.15 కోట్ల నిధులు మంజూరయ్యాయి.



భీమవరంలో నిలిచిన అమృత్ పైప్‌లైన్ల పనులు



రోడ్డు మార్జిన్‌లో ఉన్న పైపులు

స్వచ్ఛ జలాలకు ప్రాధాన్యం

ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించేందుకు రక్షిత మంచినీటి పథకాలు, పైపులైన్ల వ్యవస్థ మెరుగుదల, కుళాయి కనెక్షన్లు, మురుగు, వరద నీటిపారుదలకు పూర్తిస్థాయిలో డ్రెయిన్లు, పచ్చదనం కోసం పార్కుల అభివృద్ధికి అమృత్ పథకంలో ప్రాధాన్యమిచ్చారు.

ఏలూరు :

- మంచినీటి అభివృద్ధి పనుల నిమిత్తం రూ.2.96 కోట్లు కేటాయించారు. దీనిలో నగరపాలక సంస్థ రూ.1.37 కోట్లు చెల్లించనుండగా కేంద్రం రూ.1.14 కోట్లు, రాష్ట్రం రూ.45 లక్షలు మంజూరు చేసింది.
- పార్కుల అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయించగా నగరపాలక సంస్థ రూ.15 లక్షలు, కేంద్రం రూ.25 లక్షలు, రాష్ట్రం రూ.10 లక్షలు సమకూర్చింది.

భీమవరం :

- మంచినీటి అభివృద్ధి పనుల నిమిత్తం రూ.47.29 కోట్లు కేటాయించారు. భీమవరం మున్సిపాలిటీ రూ.22.63 కోట్లు చెల్లించనుండగా కేంద్రం రూ.17.62 కోట్లు, రాష్ట్రం రూ.7.05 కోట్లు మంజూరు చేసింది.
- పార్కుల అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయించగా మున్సిపాలిటీ రూ.15 లక్షలు, కేంద్రం రూ.25 లక్షలు, రాష్ట్రం రూ.10 లక్షలు సమకూర్చింది.

తాడేపల్లిగూడెం :

- మంచినీటి అభివృద్ధి పనుల నిమిత్తం రూ.15.40 కోట్లు కేటాయించారు. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ రూ.7.23 కోట్లు చెల్లించనుండగా కేంద్రం రూ.5.84 కోట్లు, రాష్ట్రం రూ.2.33 కోట్లు మంజూరు చేసింది.
- పార్కుల అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయించగా మున్సిపాలిటీ రూ.15 లక్షలు, కేంద్రం రూ.25 లక్షలు, రాష్ట్రం రూ.10 లక్షలు సమకూర్చింది.

అమృత్ నిధులు.. కేటాయింపు

పట్టణం	మొత్తం నిధులు (రూ.కోట్లలో)	కేంద్రం వాటా (రూ.కోట్లలో)	రాష్ట్రం వాటా (రూ.కోట్లలో)	మున్సిపాలిటీ వాటా (రూ.కోట్లలో)
భీమవరం	47.79	17.87	7.15	22.77
ఏలూరు	3.46	1.38	0.56	1.52
తాడేపల్లిగూడెం	15.90	6.09	2.43	7.38

మొదటి దశలో పైప్‌లైన్ల పనులు

అమృత్ పథకం మొదటి దశ పనుల్లో తాగునీటి సౌకర్యం, పార్కుల అభివృద్ధికి ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెంలో ప్రాధాన్యమిచ్చారు. ఇక్కడ దశాబ్దాల క్రితం వేసిన పైపులైన్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తరచూ పైపులైన్ల లీకేజీలతో కలుషిత నీరు సరఫరా అవుతోంది. దీంతో ఈ దిశగా పథకంలో పనులు చేయాలని నిర్ణయించారు.

భీమవరం.. సమన్వయ లోపం

భీమవరం పట్టణంలో హెడ్‌వాటర్ వర్క్స్ నుంచి బుధవారం మార్కెట్ వరకూ రూ.8.05 కోట్లతో 5.05 కిలోమీటర్ల పొడవునా కొత్త పంపింగ్ మెయిన్ పనుల నిమిత్తం రోడ్డును తవ్వారు. అయితే అది ఆర్అండ్‌బీ రోడ్డు కావడంతో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో పనులకు తాత్కాలికంగా అంతరాయం కలిగింది. మున్సిపాలిటీ వేంద్ర రోడ్డు, మున్సిపల్ పరిధి నుంచి హెడ్ వాటర్‌వర్క్స్ వరకూ 2.80 కి.మీ. మేర అర్అండ్‌బీ రోడ్డును స్వాధీనం చేసుకునేందుకు ఈనెల 30న కౌన్సిల్ సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించనున్నారు. ఆర్అండ్‌బీ ద్వారా ప్రభుత్వాన్ని అనుమతి కోరే అంశాన్ని అజెండాలో పొందుపరిచారు.

గూడెం.. ప్రారంభం కాని వైనం

తాడేపల్లిగూడెంలో వర్షాల కారణంగా అమృత్ పథకం పనులు ప్రారంభించలేదని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. రెండు, మూడు రోజుల్లో ప్రారంభిస్తామని అంటున్నారు.

ఏలూరులో వడివడిగా..

ఏలూరు నగరంలో అమృత్ పథకంలో పనులు ముందంజలో ఉన్నాయి. పైపులైన్ల పనులతో పాటు పార్కుల అభివృద్ధి కూడా చేపడుతున్నారు. మరోవైపు అమృత్ రెండో దశ పనులను పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ చేపట్టేందుకు ఇప్పటికే టెండర్లు పిలిచారు. మొదటి దశ పనులు చూస్తే రెండు చోట్ల నిరుత్సాహంగా ఉండగా మరోచోట పూర్తి చేయాల్సి ఉంది.

కార్మికుల ఆకలికేకలు పట్టవా..!

చాగల్లు సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల దీక్షా శిబిరం వద్ద పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

చాగల్లు:

చాగల్లు సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలను యాజమాన్యం వెంటనే చెల్లించేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి డిమాండ్ చేశారు. చాగల్లు సుగర్ ఫ్యాక్టరీ వద్ద 13 రోజులుగా దీక్షలు చేస్తున్న కార్మికుల శిబిరాన్ని సోమవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. పది నెలలుగా జీతాలు కోసం ఆలమటిస్తున్న కార్మికులకు ప్రభుత్వమే వేతనాలు చెల్లించి తర్వాత ఫ్యాక్టరీ యాజమాన్యం వద్ద వసూలు చేసుకోవచ్చు కదా అని రఘువీరారెడ్డి హితవు పలికారు. ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు ఇవ్వాల్సిన రూ.19 కోట్లు, కార్మికులకు ఇవ్వాల్సిన వేతన బకాయిలు రూ.18 కోట్లు వెంటనే చెల్లించి మూతపడిన పరిశ్రమను తెరవాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందని చెప్పారు. సమస్య పరిష్కరించమని ఆయన కార్మిక శాఖ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. టీఎన్‌టీయూసీ నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేలరాస్తున్నాయన్నారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా కార్మికుల సమస్యను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ రఫీఉల్లాబేగ్ ఫ్యాక్టరీ వర్కర్స్ స్టాఫ్ యూనియన్ అధ్యక్షుడు నీరుకొండ కృష్ణారావు, కాంగ్రెస్ నాయకులు జి.రుద్రరాజు, పి.సూరిబాబు, పాలకుర్తి ప్రభాకరచౌదరి, కామిశెట్టి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

వాయు త్రిలింగ క్షేత్రాల్లో విశేష పూజలు

పాలకొల్లు అర్బన్: వాయు త్రిలింగ క్షేత్రాలుగా ప్రసిద్ధి చెందిన శివదేవుని చిక్కాల శివదేవస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ లింగానికి ప్రత్యేకాభిషేకాలు, పార్వతీ అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. సంతాన ప్రాప్తికోసం భక్తులు ఆలయ ఆవరణలో కొబ్బరిమొక్కలు నాటారు. దిగమర్రులోని ఉమా సోమేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేశారు.



శివదేవుని చిక్కాలలో శివదేవస్వామికి అభిషేకాలు చేస్తున్న పండితులు

జీఎస్టీపై భయం వీడండి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వాణిజ్య పన్నుల శాఖ జేసీ రాజశేఖర్

తాళ్లపూడి: వ్యాపారుల్లో జీఎస్టీపై ఉన్న భయం వీడాలని, కొత్త చట్టంపై అవగాహన ముఖ్యమని వాణిజ్యపన్నుల శాఖ జిల్లా జాయింట్ కమిషనర్ టి.రాజశేఖర్ సూచించారు. వినియోగదారుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ప్రక్కిలంకలో జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. జీఎస్టీపై వ్యాపారులు, విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు జేసీ రాజశేఖర్ సమాధానమిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీఎస్టీ రావడంతో కొందరు వ్యాపారాలను మానుకోవాలని అనుకుంటున్నారని ఇది సరికాదన్నారు. జీఎస్టీలో 5 శాతం నుంచి 12, 18, 28 శాతం వరకు పన్ను ఉందన్నారు. కొత్త విధానానికి వ్యాపారులు అలవాటు పడాలని సూచించారు. 17 రకాల పన్నులను కలిపి జీఎస్టీగా మార్చారన్నారు. వినియోగదారులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. జిల్లా కార్యదర్శి ఎంఏ అన్సారీ, సీటీఓ కె.వెంకటేశ్వరరావు, మండల రైస్‌మిల్లర్స్ అధ్యక్షుడు సింహాద్రి జనార్దనరావు, వినియోగదారుల పరిరక్షణ సమితి సభ్యులు అప్పన రాజా, కె.మోహన్, కూచిభట్ల ప్రసాద్, పరస రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యా లోకానందం



2008లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న రెడ్డి లోకానందరెడ్డి

- అంకితభావానికి అవార్డు
- దేవరపల్లి హెచ్‌ఎంకు 'జాతీయ' గుర్తింపు
- ఉత్తర్వులు విడుదల
- ఉపాధ్యాయుల హర్షం

దేవరపల్లి :

ఆయన విద్యా లోకానికి ఆనందం పంచారు. జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించారు. అంకితభావంతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన పేరు లోకానందరెడ్డి. దేవరపల్లి మండలం త్యాజంపూడి జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం.

సెప్టెంబర్ ఐదున జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా త్యాజంపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రెడ్డి లోకానందరెడ్డిని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. ఈ మేరకు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఉపాధ్యాయ దినోత్సవం నాడు భారత రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకోనున్నారు. 1959 జనవరి 20న సుబ్బారెడ్డి, పద్మావతి దంపతులకు కామవరపుకోట మండలం జలవారిగూడెంలో జన్మించిన లోకానందరెడ్డి బొర్రంపాలెం, యర్నగూడెం, కొమ్ముగూడెం, వీరంపాలెం, కామవరపుకోట, త్యాజంపూడి పాఠశాలల్లో విద్యాభ్యాసం చేశారు. అనంతరం ఉపాధ్యాయ వృత్తి చేపట్టి అవే పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. 1983లో బొర్రంపాలెం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ప్రవేశించిన లోకానందరెడ్డి అంకిత భావంతో పనిచేసి 2008, 2014 సంవత్సరాల్లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. అప్పటి ముఖ్యమంత్రులు వై.ఎస్.రాజశేఖరరెడ్డి, ఎన్. చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

వృత్తిపై మమకారం.. సేవాభావం

లోకానందరెడ్డికి వృత్తిపై మమకారం ఎక్కువ. తన కుమార్తె, కుమారుల వివాహాల సమయంలోనూ ఆయన సెలవు పెట్టకుండా పనిచేశారు. 2015లో పదో తరగతి పరీక్షల సందర్భంగా రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైనా.. శస్త్రచికిత్స జరిగినా.. త్వరగా కోలుకుని విధులకు హాజరయ్యారు. ఆయనకు సేవాభావం కూడా ఎక్కువే. పేద విద్యార్థులకు ఆర్థికంగా సాయం చేసి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. దాతల సహకారంతో త్యాజంపూడి హైస్కూలును అభివృద్ధి చేస్తున్నారు.

మరెన్నో అవార్డులు

లోకానంద రెడ్డిని మరెన్నో అవార్డులు వరించాయి. 2004లో ప్రతిభా అవార్డు, 2005లో జిల్లా ఉత్తమ అవార్డు, 2008లో ఎన్‌ఎఫ్‌టీడబ్ల్యూ అవార్డు, 2011లో ఉత్తమ పాఠశాల అవార్డు, 2012లో విద్యాప్రదాత, ఆల్ ది బెస్ట్, గురుబ్రహ్మ, అవార్డులు అందుకున్నారు. 2014లో బౌద్ధ ప్రచార సంస్థ ద్వారా ఆదర్శ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. అనంతరం రాష్ట్రస్థాయి అవార్డును అందుకుని ప్రముఖులతో సత్కారాలు పొందారు.

అవార్డు నగదు పాఠశాలకే..



జాతీయ అవార్డుగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 50 వేల నగదును పాఠశాల అభివృద్ధికే విరాళంగా అందజేస్తా. ఉద్యోగ విరమణ వరకూ విద్యాభివృద్ధికి కృషి చేస్తా. ఇటీవల అమెరికాలోని సైన్స్ సెంటర్‌ను సందర్శించి అక్కడ విద్యా విషయాలను వివిధ పాఠశాలల్లో ప్రదర్శించాము. కొలంబియా, బోస్టన్, హరిబాగ్ విశ్వవిద్యాలయాలను సందర్శించాం.

లోకానందరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, త్యాజంపూడి

మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహం



లోకానంద రెడ్డి మెరిట్ విద్యార్థులను గుర్తించి ప్రోత్సహిస్తారు. ఐదేళ్లుగా పాఠశాలను అభివృద్ధి చేశారు. దాతలను సమీకరించి మౌలిక వసతులు కల్పించారు. ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా ఉన్నారు. పదో తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధనలో కృషి చేస్తున్నారు.

– టి.వి.రామారావు, ఉపాధ్యాయుడు, జెడ్పీ హైస్కూల్, త్యాజంపూడి

పేద విద్యార్థులకు సాయం



లోకానంద రెడ్డి మాస్టారు పేద విద్యార్థులకు సాయం చేస్తున్నారు. పాఠశాల అభివృద్ధితోపాటు విద్యాప్రమాణాలు పెంచడానికి కష్టపడుతున్నారు. ఆదివారమూ పాఠశాలకు వచ్చి పనిచేస్తూ ఉంటారు. ఆయనకు జాతీయ అవార్డు రావడం ఆనందంగా ఉంది. విద్యార్థులకు క్రమశిక్షణతోపాటు మంచి విద్యను బోధిస్తున్నారు. ఖాళీ సమయంలో క్లాసులకు వచ్చి గణితం, ఇంగ్లిషు అర్థమయ్యేలా బోధిస్తారు.

– టి. నాగరత్నం, 10వ తరగతి విద్యార్థిని, జెడ్పీ హైస్కూలు, త్యాజంపూడి

తెలుగు



నేడు తెలుగు భాషా దినోత్సవం

తెలుగుజాతి మనది.. ని
వెలుగు జాతి మనది.. వి
నికపై తెలుగు స్థానం స
పంచదార కన్నా.. పాల
కన్నా మధురమైనది మ
రెండువేల సంవత్సరాల
చరిత్ర ఉన్న తెలుంగుకు
హోదా కోసం న్యాయం
వరకూ వెళ్లి పోరాడి సా
న్నాం. దీనిని పదికాలాల
పదిలంగా కాపాడుకోవ
బాధ్యత.. నేడు తెలుగు
దినోత్సవం సందర్భంగా
అందరం బాస చేద్దాం..
బాసటగా నిలుద్దాం..

– ఉ

- ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, అధికార సమాచార వినిమయం కేవలం తెలుగులోనే అమలు కావాలి.
- తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలపై మక్కువను పెంచే పాఠ్యాంశాలు విద్యార్థులకు చేరువ చేయాలి.
- తెలుగు వారి ప్రధాన పండగలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిధుల లేమి

తెలుగు '

లేకుండా నిర
- కవులు, కళా
గుర్తించాలి.
ఒత్తిళ్లకు తల
- అంతర్జాతీయ
తను చేర్చిన
అందుకు మా

రాజుగారి పెరటి చెట్లు

ఆయన పేరు ఎం.వి.సూర్యనారాయణరాజు. ఊరు ఏలూరుపాడు. స్వాతంత్ర్య సమరయోధుడు. రైతు కార్యాచరణ సమితి సభ్యుడు. ఆయన తన పెరడులో ఔషధగుణాలున్న మొక్కలు పెంచుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయనకు మొక్కలు పెంచడమంటే ఇష్టం, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పలు రకాల పండ్ల మొక్కలను తీసుకొచ్చి ఇక్కడ పెంచుతున్నారు. ఇవి పండ్లు కూడా కాస్తున్నాయి. కమరిక, దొండ ఉసిరి, కమలా నిమ్మ, అంజూర పండ్ల చెట్లుతోపాటు సపోటా, మామిడి, రాసి ఉసిరి, జామ వంటి చెట్లు ఆయన పెరటిలో ఉన్నాయి. దొండ ఉసిరి, కమరిక, అంజూర ఫలాల్లో ఔషధ గుణాలు ఉంటాయని సూర్యనారాయణరాజు తెలిపారు. ఎటువంటి మందులూ వాడకుండా వీటిని సహజసిద్ధంగా పెంచుతున్నట్టు వివరించారు. దొండ ఉసిరిని కూరల్లోనూ వినియోగించవచ్చని ఆయన వెల్లడించారు.

– కాళ్ల



దొండ ఉసిరి చెట్టును చూపిస్తున్న సూర్య నారాయణరాజు









ఆహా..

క్రేజీ నా

తాడేపల్లిగూడెం :

సొరపిట్టు. ఇది తమిళనాడు బ్రాండ్ వంటక
మాంసాహార ప్రియులే కాకుండా శాకాహారులూ ఒక
అనుకునేలా ఉండే లావిష్ డిష్ ఇది. సముద్ర
ప్రాంతంలో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. స
చేపలతో చేసే ప్రత్యేకమైన వంటకం పిట్టు. ఇది
ప్రత్యేక మెనూగా మారింది. విందులు, వినోద
పాలుపంచుకుంటోంది. భుజించడానికి రుచికర
ఉండటంతోపాటు ముళ్ల వంటి బెడ
లేకపోవడం దీని ప్రత్యేకత. నరసాపురం
అంతర్వేదిల నుంచి సొర చేపలు భీమవరం
మార్కెట్‌కు వస్తున్నాయి. అక్కడి నుంచి
ఇతర ప్రాంతాలకు రవాణా అవుతు
న్నాయి. దీంతో వీటి కొనుగోలుకు
మాంసాహార ప్రియులు ఆసక్తి చూపు
తున్నారు. ఎవరైనా సొరపిట్టు
కూర ఒక్కసారి తింటే.. కోరిమ
మళ్లీమళ్లీ చేయిం
కోవాలనుకుంటారు. దీ
ఎలాంటి అతిశయోక్తి

తల్లీ వందనం

ండుగ
శ్వ యవ
స్థిరం..
మీగడ
 భాష.
 పైబడి
 ప్రాచీన
స్థానం
ధించుకు
పాటు
డం మన
భాషా
 దీనికోసం
 భాషకు

ంగుటూరు

అందమైన నుడికారం కల మృధుమధుర భాష తెలుగు. చెరుకు కన్నా తీయనైనది.. పనస కన్నా.. మధురమైనది తెలుగు అని మన పూర్వీకులు కొనియాడారు. రెండు వేల ఏళ్ల క్రితమే అవనిపై ఆవిర్భవించిన భాష మనది. ఇంత గొప్ప భాష ప్రస్తుతం సంక్లిష్టంలో పడింది. మాతృభాష మాట్లాడడాన్ని చాలామంది చిన్నతనంగా భావిస్తున్నారు. పాఠశాలలు, విద్యాసంస్థల్లో తెలుగు మాట్లాడితే పిల్లలకు జరిమానాలు విధిస్తున్నారు. ఈ పరిస్థితి మారాలి. పరాయి భాష మోజులో మన భాషను మరిచిపోకూడదని భాషా ప్రేమికులు కోరుతున్నారు. దీనికోసం ప్రముఖ విద్యావేత్త, తెలుగు పండితుడు డాక్టర్ జటావల్లభుల సాయిరాం తెలుగు భాష పదిలం కోసం పది సూచనలు చేశారు.

తెలుగు పిడుగు.. గిడుగు



గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిరోజున తెలుగు భాషా దినోత్సవం జరుపుకోవడానికి ప్రత్యేక కారణం ఉంది. శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేట గ్రామంలో 1863 ఆగస్టు 29న జన్మించిన గిడుగు రామ్మూర్తి పంతులు ప్రముఖ కవి గురజాడ అప్పారావు సహాధ్యాయి. రామ్మూర్తి పంతులు తెలుగు భాషా వికాసానికి ఎనలేని కృషి చేశారు. వ్యవహారిక భాషోద్యమానికి నాయకత్వం వహించారు. అందుకే ఆయన పుట్టినరోజును తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

తెలుగు సంస్కృతి ప్రత్యేకమైనది

మన తెలుగు సంస్కృతి, సంప్రదాయం ప్రత్యేకమైనది. మానవీయ కోణంలోనూ భారతీయ దార్శనికతలోనూ తెలుగు సంప్రదాయాల పాత్ర అమోఘమైనది. వివిధ ఆచార వ్యవహారాల్లోనూ, పెళ్లి,పేరంటాల్లోనూ, నోములు, వ్రతాల్లోనూ మానవ సేవే మాధవ సేవ పరమార్థాన్ని నింపుకోవడం మన ప్రత్యేకత. సంక్రాంతి, అట్లతద్దె పర్వ దినాల సమాచరణలో పదహారణాల తెలుగు సంస్కృతి ఉట్టిపడుతూ ఉంటుంది.

పది'లం కావాలంటే

వ్యహించాలి.
కారుల ప్రతిభను
రాగద్వేషాలు లేకుండా,
గ్గకుండా ఇది జరగాలి.
 స్థాయికి తెలుగు ఘన
ప్రతిభావంతులకు,
ర్గదర్శకులుగా ఉన్నవారికి
ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

ముఖ్యంగా యువ రచయితలకు ప్రోత్సాహం ఉండాలి.

- తెలుగు రుచులు, తెలుగు అభిరుచులను పెంచేలా ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా కార్యాచరణ ప్రారంభించాలి.
- తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులకు విద్యా ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి.
- ప్రభుత్వం తెలుగు శతక పద్యాలపై రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించి, ప్రతిభను ప్రోత్సాహించాలి.
- నూతన రచనలు వెలుగులోకి రావడానికి చేయూతనివ్వాలి.
- ప్రతి జిల్లా కేంద్రంలోనూ తెలుగు వికాస భవనాలు నిర్మించి తెలుగు భాషా సేవా కార్యక్రమాలు నిర్వహించాలి.



డాక్టర్ జటావల్లభుల సాయిరాం

తెలుగు తేజం

సూర్యకాంతి వెచ్చదనం
చంద్రకాంతి చల్లదనం
అజంతా భాష
అందమైన భాష
నా తెలుగు భాష
శాతవాహనుల ఏలుబడిలో
తొలి అడుగు వేసింది తెలుగు
కాకతీయుల గొడుగు నీడలో
కదం తొక్కింది తెలుగు
కృష్ణ దేవరాయుల పాలనలో
పడగెత్తి నిలిచింది తెలుగు
నాంది పలికింది తెలుగు
మన మాతృభాష తెలుగు
ప్రఖ్యాత భాష తెలుగు
అత్యంత ప్రాచీన భాష తెలుగు
మన చేతనతో
తెలుగుకు రావాలి
పూర్వ వైభవం
దశదిశల వ్యాపించాలి
తెలుగు తేజం



పంపన సాయిబాబు,
తెలుగు ఉపాధ్యాయులు,
జెడ్పీ ఉన్నత పాఠశాల,
వీరవాసరం

మనః'పూర్వ'క వందనం

ఆదికవిని మరిపించావు
ఆదికవిని నీ వర్ణమాలతో మైమరపించావు
నీ సాహితీ క్షేత్రంలో
ఎంతోమంది కవులు ఘనకీర్తికెక్కారు
నిన్నుతాకి పునీతులైన కవీంద్రులు
ఎందరో ఎందరెందరో
నీవు మాకెప్పుడూ పదహారణాల
నిత్య నూతన తరుణిలా కనిపిస్తావు
ఎన్ని హైటెక్కులు
ఎన్ని గ్లోబలైజేషన్‌లు వచ్చినా
నీ శోభ నీదే
కార్పొరేట్ కర్మాగారాల్లో
నీ ఊసేలేకపోయానా
చివరికి పోటీ పరీక్షలకు నీవే దిక్కు
వచ్చీరానీ యాంకరింగ్‌లతో
నిన్ను గాయపరుస్తుంటే
పై నుంచి ఆదికవులు
నిన్ను మరుగున పడనివ్వకుండా
ఎల్లప్పుడూ దీవిస్తూనే ఉంటారు
నిన్ను పండిత వర్గానికే
పేటెంట్ రైట్స్ కాకుండా
పామరవర్గానికి దగ్గరగా చేసిన
వ్యావహారిక భాషోద్యమ పిడుగు
మన గిడుగు నిత్యస్మరణీయుడు
గ్రాంథికం నుంచి నిన్ను
ఆధునిక పుంతలు తొక్కించిన
గిడుగు నీకు మానస పుత్రుడు
ఆధునిక ప్రక్రియలతో శోభిల్లుతూ..
ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్‌గా
దేశభాషలందు తెలుగు లెస్సగా
నేడు ప్రాచీన భాషగా
హోదా పొందిన ఓ మాతృమూర్తి
నీకిదే వందనం, పాదాభివందనం



ఎం.పెద్దిరాజు, తెలుగు ఉపాధ్యాయుడు, పంగిడిగూడెం ఉన్నతపాఠశాల, ద్వారకాతిరుమల మండలం

..! సొరపిట్టు

న్‌వెజ్ డిష్


- ఓ పట్టుపట్టు
- పసందైన వంటకం
- మాంసాహారులు లొట్టలేయాల్సిందే
- పాలసొర టేస్టే వేరు



సొర చేపలు

ం. చూడగానే నోరూరిస్తుంది.
క్కసారి టేస్టు చూస్తే పోలా
పు చేపలకు మన
ముద్రపు సొర
 ఇటీవల
ాలలో
ంగా
ద

చు
నిలో
లేదు.



చవులూరించే సొర పిట్టు

రెండురకాల సొరలు

సొర చేపలలో రెండు రకాలు ఉన్నాయి. ముంబై వంటి ప్రాంతాల నుంచి వచ్చేవి ఓ రకం. మన ప్రాంతంలో పాలసొరలు ఎక్కువగా దొరుకుతాయి. ఈ రకం చేప ధర కిలో రూ.300 వరకు ఉంది. ముంబై నుంచి వచ్చే సొరలు పెద్దవిగా ఉంటాయి. ఇవి కిలో రూ.150కి దొరుకుతాయి. కానీ పాల సొరకున్నంత రుచి ముంబై సొరలకు ఉండదు.



సొరచేప ముక్కలు

చింతచిగురుతో వండితే వాహ్..

సొరచేపను నాలుగు రకాలుగా వండుకోవచ్చు. ఎక్కువగా సొరపిట్టుగా వండుతారు. సొర చేపను ముక్కలుగా చేసిన తర్వాత వాటిలో కొద్దిగా నీరు పోసి. చిటికెడు పసుపు వేసి స్టౌపై పది నిమిషాలు ఉడకనివ్వాలి. తర్వాత వేరే బాణీలో నూనె పోసి ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, జీలకర్ర, అల్లం పేస్టు వేయాలి. పది నిమిషాలు వేయించిన తర్వాత అంతకు ముందు పసుపు వేసి ఉడికించిన సొర చేప ముక్కల పైతోలును తీసి ముక్కలను బాగా పిసకాలి. అలా వచ్చిన పిట్టును వేయించిన ముక్కలలో వేయాలి. కొద్దిగా పసుపు, కారం, ఉప్పు చల్లి కలపాలి. పది నిమిషాల అనంతరం కరివేపాకు. కొత్తిమీర వేసి ఉడికించి ఐదు నిమిషాల తర్వాత దించాలి. దీనిని వేడివేడి అన్నంలో కలుపుకుని తింటే ఆ అనుభూతే వేరు. సొర పిట్టులో చింతచిగురు వేసి వండుకుంటే ఇంకా బాగుంటుంది. సొర ఇగురు, సొర పులుసు కూడా పెడతారు. కొందరు సొర పిట్టులో కోడిగుడ్డు సొనను కూడా వేసుకుని వండుకుంటారు. ఇదొక రుచి.

గరగపర్రులో దళితుల దీక్షలు ప్రారంభం

ప్రభుత్వ హామీల అమలుకు డిమాండ్



దీక్షలను ప్రారంభిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు

పాలకోడేరు : సాంఘిక బహిష్కరణకు గురైన దళితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు దళిత పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం గరగపర్రులో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు, భవన నిర్మాణం మిగిలిన వారందరికీ రూ.లక్ష చొప్పున చెక్కుల పంపిణీ, దళిత వాడల్లో మౌలిక సౌకర్యాలు, ఇళ్ల స్థలాల పంపిణీ, మృతుడు యాకోబు కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. కొద్దిమందికే చెక్కులు పంపిణీ చేశారని, హామీలను అమలు చేసే వరకూ దీక్షలు కొనసాగిస్తామని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి కె.లక్ష్మణరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొర్ల రామకృష్ణ, జె.సత్యనారాయణ, దళిత పోరాట కమిటీ నాయకుడు ఎరిచర్ల రాజేష్, ఏసుపాదం, ఎరిచర్ల లాజరు, సత్యం, సౌభాగ్యం, మణమ్మ, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కవిసమ్మేళనం

తణుకు టౌన్ : తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా జిల్లా రచయిత సంఘం ఆధ్వర్యంలో కవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్టు జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షుడు కానూరి బదరీనాద్ తెలిపారు. మంగవారం మధ్యాహ్నం ఏలూరులోని సీనియర్ సిటిజన్స్ భవన్‌లో నిర్వహిచే కార్యక్రమానికి జిల్లాలోని కవులు, రచయితలు పాల్గొనాలని ఆయన కోరారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

భీమవరం టౌన్ : మతోన్మాదానికి వ్యతిరేకంగా యువజన, విద్యార్థి సంఘాలు పోరాడాలని సీపీఐ రాష్ట్ర క్రమశిక్షణా సంఘం చైర్మన్ నెక్కంటి సుబ్బారావు పిలుపునిచ్చారు. భీమవరం క్లాత్ మర్చంట్ అసోసియేషన్ భవనంలో మూడు రోజులపాటు నిర్వహించే అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా స్థాయి విద్యావైజ్ఞానిక తరగతులను సీపీఐ జిల్లా కార్యదర్శి డేగ ప్రభాకర్ సోమవారం జెండాలు ఆవిష్కరించి ప్రారంభించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ నాయకుడు ఎం.సీతారాం ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సుబ్బారావు మాట్లాడుతూ యువజన, విద్యార్థి సంఘాల ఉద్యమాలను చరిత్రను వివరించారు. ప్రభాకర్ మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడడానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అప్సర్ మాట్లాడుతూ యువజన పోరాటాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ రంగారావు, వైట్ల విద్యాధర్, ఆర్.భాస్కరరావు, కె.వెంకట్రావు, ఎన్.అప్పలస్వామి, హేమ శంకర్, కె.మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

5న ఉపాధ్యాయులకు సన్మానం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా విద్యారంగంలో విశేష సేవలందించిన ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు వైఎస్సార్ టీ చర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు గెడ్డం సుధీర్ తెలిపారు. సెప్టెంబర్ 5న చింతలపూడిలోని ఏఎంసీ హాలులో మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఆళ్ల నాని, ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ కోటగిరి శ్రీధర్, చింతలపూడి నియోజకవర్గ కోఆర్డినేటర్ దయాల నవీన్ బాబు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి పాల్గొంటారని తెలిపారు.

మిలీనియం మార్చ్‌కు మద్దతు

సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబర్ 1న నిర్వహించే మిలీనియం మార్చ్‌కు వైఎస్సార్ టీఎఫ్ పూర్తి మద్దతు తెలుపుతుందని సుధీర్ తెలిపారు. సీపీఎస్ ఉద్యోగులు, ఓపీఎస్ సాధించే వరకు తమ సంఘం వారికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

పాసుల ఫీవర్

- ఆర్టీసీ కార్మికులకు టార్గెట్లు
- పూర్తికాకుంటే ప్రోత్సాహకాల్లో కోత!
- పెరిగిన పని ఒత్తిడి

ఏలూరు (ఆర్ఆర్‌పేట) :

ఆర్టీసీ బస్సు చార్జీల్లో రాయితీ కల్పించి ప్రయాణికులను ఆకర్షించేందుకు ఆ సంస్థ క్యాట్ కార్డు, వనిత ఫ్యామిలీ కార్డు వంటి పాసులను జారీ చేస్తోంది. ఈ కార్డులను పశ్చిమ రీజియన్ పరిధిలోని తెల్ల రేషన్ కార్డున్న ప్రతి కుటుంబానికీ అందించి, సంస్థకు మరింత ఆదాయం పెంచే ఆలోచనలో అధికారులున్నారు. ఈ మేరకు జిల్లాలో సుమారు 11 లక్షల తెల్ల కార్డుదారులను గుర్తించారు. వీరందరికీ రాయితీ కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టారు. కార్మికులకు లక్ష్యాలు నిర్దేశిస్తున్నారు. దీంతో ఉద్యోగాలు చేయాలా లేక లక్ష్య సాధనకు రోడ్డెక్కాలా అనే ఆందోళనతో వారు గగ్గోలు పెడుతున్నారు.

ఇంటిల్లపాదికీ రాయితీ

ఆర్టీసీ ప్రస్తుతం వనిత ఫ్యామిలీ కార్డుల పక్షోత్సవాలు నిర్వహిస్తోంది. మహిళకు కార్డు మంజూరు చేసి ఇంటిల్లిపాదికీ ప్రయాణంలో రాయితీ కల్పించే ఈ పథకాన్ని ప్రయాణికులందరికీ చేరువ చేయడమే దీని లక్ష్యం. రూ.100 చెల్లించి వనిత కార్డు తీసుకున్న మహిళ కుటుంబంలో ఇతర సభ్యులూ రూ.20 చొప్పున చెల్లిస్తే కార్డులు మంజూరు చేస్తారు. రూ.250 చెల్లించి క్యాట్ కార్డు తీసుకున్న కుటుంబంలో ఇతర సభ్యులూ రూ.100 చొప్పున అదనంగా చెల్లిస్తే రాయితీ ప్రయాణ కార్డులు అందిస్తారు. ఈ కార్డులు ఎక్కువ మందికి చేరాలంటే సంస్థ కార్మికులూ కార్డులు అమ్మాలని లక్ష్యం విధించారు.

కార్మికులే టార్గెట్

ఇప్పటి వరకూ పశ్చిమ రీజియన్ పరిధిలో 5,420 మంది క్యాట్, 14,820 మంది వనిత ఫ్యామిలీ కార్డుల లబ్ధిదారులు ఉన్నారు. 11 లక్షల తెల్లకార్డుదారుల్లో అధిక శాతం మందికి ఈ కార్డులు అందించేందుకు కార్మికులకు టార్గెట్లు విధించారు. దీంతో పాటు 10వ తరగతి లోపు చదువుతున్న విద్యార్థులకు అందించే ఉచిత బస్సు పాసులకు ఇచ్చే కార్డులకు (ఒక్కొక్కటికి రూ.40) కార్మికులే దాతలను తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రయాణికులతో ఎక్కువగా పరిచయాలుండే కండక్టర్లను ఈ పనికి పురమాయించారు.



దీంతో కండక్టర్లు టిక్కెట్టే కొట్టాలా కార్డులను అంటగట్టే పనిలో ఉండాలా అని ప్రశ్నిస్తున్నారు. లక్ష్యాలను సాధించలేని వారికి సంస్థ ప్రతినెలా ఇచ్చే ప్రోత్సాహకాల మొత్తం నుంచి వారికిచ్చిన లక్ష్యాల మేరకు వసూలు చేస్తున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు.

సిబ్బంది కొరత



ఇప్పటికే సరిపడినంత మంది సిబ్బంది లేకపోవడంతో కార్మికులు తీవ్ర పని ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు ఇప్పుడు ఆ కార్డులు, ఈ కార్డులంటూ వారికి లక్ష్యాలు నిర్దేశించడం మంచిది కాదు. కొందరు డిపో మేనేజర్లు కార్మికులకు వచ్చే ప్రోత్సాహకాల నగదును ఇవ్వకుండా కార్డుల నిమిత్తం జమచేసుకుంటున్నారని చెబుతున్నారు. ఇది చాలా దారుణం.

– టి.పట్టాభిరామ్ దొర, రీజనల్ కార్యదర్శి, ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్

సహకారమే కోరాం



ఫ్యామిలీ కార్డు, క్యాట్ కార్డుల విషయంలో కార్మికులకు ఎటువంటి టార్గెట్లు పెట్టలేదు. ఎక్కువ కార్డులు మంజూరు చేయాలనే లక్ష్యం మేరకు వారు కూడా సహకరించాలని కోరాం. అయితే నిర్బంధంగా కార్డులు తీసుకురావాలని చెప్పలేదు. ప్రోత్సాహకాల నగదును డిపో మేనేజర్లు వేరే విధంగా వాడుకునే వీలు లేదు. ఆ నగదు వారికి చెల్లించవలసిందే.

– ఎస్.ధనుంజయరావు, ఆర్టీసీ రీజనల్ మేనేజర్

మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయండి

ఏలూరు (ఆర్ఆర్‌పేట):

సీపీఎస్‌ను రద్దుచేయాలని కోరుతూ విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు సెప్టెంబర్ 1న నిర్వహించే మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పి.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంఘీభావం తెలుపుతూ సోమవారం స్థానిక పీఆర్‌టీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడారు. సెప్టెంబర్ 1న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రానికి ఉదయం 9 గంటలలోపు చేరుకోవాలని, సీపీఎస్ అంతానికి శాశ్వత పరిష్కార దిశగా జరుగుతున్న పోరాటంలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ సుబ్బారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు, ఏలూరు నగర గౌరవాధ్యక్షుడు నెరుసు రాంబాబు, ఏవీ కాంతారావు, మండల అధ్యక్షులు ఎస్.సత్యనారాయణ, దెందులూరు మండల అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్, నాగేంద్రసింగ్ పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న పీఆర్‌టీయూ నాయకులు

ఉపాధ్యాయ సంఘాల మద్దతు

మిలీనియం మార్చ్‌కు వివిధ ఉపాధ్యాయ సంఘాలు వేర్వేరు ప్రకటనల్లో మద్దతు తెలిపాయి. ఈ మేరకు యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, బి.గోపిమూర్తి, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజగోపాల్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీఎన్‌వీ ప్రసాద్, బీఏ సాల్మన్‌రాజు వేర్వేరు ప్రకటనల్లో మద్దతు తెలిపారు.

విద్యుత్ ఉద్యమమే స్ఫూర్తి

ఏలూరు (సెంట్రల్): ప్రభుత్వం అవలంబిస్తోన్న ప్రజావ్యతిరేక విధానాలపై విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని సీపీఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు కె.రాజారామ్మోహన్ రాయ్ పిలుపునిచ్చారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విద్యుత్ అమరవీరుల వర్ధంతి సభలో ఆయన పాల్గొన్నారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ ప్రభుత్వం సంస్కరణ పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే పనిలో భాగంగా చార్జీలు విపరీతంగా పెంచారని గుర్తుచేశారు. చార్జీల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో పెద్దెత్తున ప్రజలతో పోరాటం చేశామని, ఆగస్టు 28న హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉద్యమకారులపై చంద్రబాబు ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించిందని వివరించారు. ఈ ఘటనలో వందలాది మంది గాయపడగా, ముగ్గురు మృతి



చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను మారానంటూ ప్రజలను నమ్మించి తిరిగి అధికారం చేపట్టిన చంద్రబాబులో ఏ మాత్రం మార్పురాలేదని, విధానాలు మారలేదని ఇందుకు తుందుర్రు ఉద్యమేనని నిదర్శమని వివరించారు. తొలుత విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పి.కిషోర్, గుడిపాటి నరసింహారావు, పిచ్చుక ఆదిశేషు, వి.సాయిబాబా పాల్గొన్నారు.

పీతల సాగుతో అధిక లాభాలు

నరసాపురం రూరల్ : పీతలు, పండుగప్ప సాగులో ఆధునిక పద్ధతులు అవలంబించడం ద్వారా అధిగ దిగుబడి సాధించి లాభాలు పొందవచ్చని మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ అంజలి అన్నారు. మండలంలోని తూర్పుతాళ్లు చామకూరిపాలెం ప్రాథమిక పాఠశాల వద్ద సోమవారం జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన మూడు రోజుల సదస్సును ఆమె ప్రారంభించారు. తీరప్రాంత గ్రామాల్లో వా తావరణం పీతలు, పండుగప్పల సాగుకు అనుకూలమన్నారు. ఇప్పటి వరకూ రైతులు చేప, వనామీ, టైగర్, రొయ్యల సాగుపైనే ఎక్కువగా దృష్టి సారించారని, పీతలను బాక్సుల్లో ఉంచి సాగుచేయడం ద్వారా తక్కువ ఖర్చుతో పాటు అధిక లాభాలను ఆర్జించవచ్చని వివరించారు. మూస పద్ధతిలో కాకుండా మత్స్యశాఖ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనల మేరకు సాగు చేయాలన్నారు. నరసాపురం మండలంలో ఇప్పటికే చంద్రన్న రైతు క్షేత్రంలో భాగంగా పండుగొప్ప, పీతల రైతు ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సర్పంచ్ చామకూరి సుబ్బలక్ష్మి రామ్మోహనరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీటీసీ పుచ్చకాయల తిరుపతమ్మ, మత్స్యశాఖ ఉపసంచాలకులు డాక్టర్ ఫణి ప్రకాష్, మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఎ.అప్పలరాజు, రమణకుమార్, అభివృద్ధి అధికారులు ఎల్ఎన్ఎన్ రాజు, వి.సత్యనారాయణ, ఏడీ ఏడుకొండలు, ప్రతిభ, ఎంపీఈఏలు, రైతులు పాల్గొన్నారు.

తీరం.. రక్షణ ప్రశ్నార్థకం

• తెరపైకి మెరైన్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు ప్రతిపాదన • గతంలోనే స్థల పరిశీలన • ఐదేళ్లుగా నిరీక్షణ

నరసాపురం :

నరసాపురం తీరప్రాంతంలో రక్షణ ప్రశ్నార్థకంగా మారింది. కొంత కాలంగా మెరైన్‌పోలీస్ స్టేషన్ ఏర్పాటుపై హడావిడి చేయడం, మళ్లీ విషయం మరుగున పడడం పరిపాటిగా మారింది. నాలుగైదేళ్లుగా ఇదేతంతు నడుస్తోంది. రెండేళ్ల క్రితం అంతర్వేదిలో మెరైన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడంతో, ఇక ఇక్కడ అలాంటి ప్రతిపాదనలు ఉండవని భావించారు. అయితే జిల్లాలో తీరప్రాంత గ్రామాలు ఎక్కువగా ఉండటంతో ఆ అంశం మళ్లీ తెరమీదకొచ్చింది. ఖచ్చితంగా ఇక్కడ మెరైన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటవుతుందని రెవెన్యూ శాఖలు పేర్కొంటున్నాయి. కొన్నేళ్ల క్రితం సముద్ర మార్గం ద్వారా కసబ్ సహా పలువురు తీవ్రవాదులు ముంబాయ్ నగరంలోకి ప్రవేశించి మారణహోమం సృష్టించారు. సరిగ్గా అప్పుడే కేంద్రం మన రాష్ట్ర తీరప్రాంత జిల్లాల్లో రక్షణ చర్యలపై దృష్టిపెట్టింది. అందులో భాగంగా నరసాపురం తీరప్రాంతంలో మెరైన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు.

ఉపయోగాలున్నా..
పెండింగ్ ఎందుకో?

మెరైన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఐదేళ్ల క్రితం అంటే 2012లో దాదాపు రంగం సిద్ధం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కూడిన ప్రతినిధి బృందం నరసాపురం తీరగ్రామాల్లో పర్యటించింది. నరసాపురం మండలం చినమైనవానిలంక, మొగల్తూరు మండలం పేరుపాలెం ప్రాంతాలను అధికారులు పరిశీలించారు. చినమైనవానిలంకలో ఓ ప్రాంతాన్ని స్టేషన్ ఏర్పాటుకు అనువుగా గుర్తించారు. అయితే నరసాపురంతో పాటు ప్రతిపాదనలో ఉన్న మరోప్రదేశమైన తూర్పుగోదావరి జిల్లా అంతర్వేదిలో మాత్రం 2013లో మెరైన్‌పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేసేశారు. ఇక్కడ మాత్రం పెండింగ్ పెట్టారు. మన జిల్లాలోని నరసాపురంలో 19 కిలో మీటర్ల మేర తీరప్రాంత ఉంది. తరచూ ప్రకృతి విపత్తులు సంభవించడంతో ఇక్కడ మెరైన్ పోలీస్ స్టేషన్ అవసరమని నిపుణులు గుర్తించారు. ఈ స్టేషన్ అందుబాటులో ఉంటే తీరప్రాంత భద్రత, రక్షణే కాకుండా ఇతర ఉపయోగాలుంటాయి. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణహాని కలుగకుండా రక్షించడం మెరైన్ స్టేషన్ సిబ్బంది చేస్తుంటారు. బోట్లు, విపత్తు రక్షణ సామగ్రి వారివద్ద అందుబాటులో ఉంటుంది. మెరైన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు ప్రతిపాదనలపై ఇటీవల పోలీస్‌శాఖ మరోసారి కేంద్రం దృష్టిలో పెట్టింది. ఇంతకుముందు ఎస్పీగా పని చేసిన భాస్కర్‌భూషణ్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. స్థల పరిశీలన కూడా చేశారు. ఇటీవల కదలికతో మెరైన్ స్టేషన్ సాకారమవుతుందోలేదో వేచిచూడాల్సి ఉంది.


మెరైన్ పోలీస్ స్టేసన్ ఏర్పాటు చేస్తామని చెప్తున్న చినమైనవానిలంక తీరం

స్థల సమస్యలేదు



తీరంలో మెరైన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు స్థల సమస్య లేదు. గతంలో గుర్తించాలమని చెపుతున్న చినమైనవానిలంకలో కూడా ప్రభుత్వ భూములున్నాయి. నేను బాధ్యతలు తీసుకున్న తరువాత మాత్రం ఈ అంశం నా దృష్టికి రాలేదు.

– సుమిత్ కుమార్ గాంధీ, సబ్‌కలెక్టర్

స్థలాల పరిరక్షణ బాధ్యత అధికారులదే

'మీ కోసం'లో కలెక్టర్ భాస్కర్

ఏలూరు (మెట్రో) :

ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులదేనని కలెక్టర్ కాటంనేని భాస్కర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

- పొలమూరు మూమూడూరు మధ్యలోని తన పొలం వద్ద ఆర్‌అండ్‌బీ స్థలాన్ని ఆక్రమించి పాత ఇనుము సామాన్లు నిల్వ చేసే గొడౌన్ ఏర్పాటుచేయడంతో రాకపోకలకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని పెనుమంట్ర మండలం పొలమూరుకు చెందిన పితాని సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆక్రమణ తొలగింపునకు చర్యలు తీసుకోవాలని రోడ్లు, భవనాల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరును ఆదేశించారు.
- పోలవరం గ్రామం మసీదు వీధిలో రోడ్లు, డ్రెయిన్లు లేక ఇబ్బందులు పడుతున్నామని పోలవరానికి చెందిన సయ్యద్ జిలాని వినతిపత్రం అందించడంతో ఈ మేరకు నివేదిక ఇవ్వాలని డ్వామా పీడీ వెంకటరమణను కలెక్టర్ ఆదేశించారు.
- ఏలూరు మండలం మాదేపల్లి కాలనీ వాసులు తమ కాలనీలో రోడ్లు, తాగునీరు, డ్రెయిన్ సౌకర్యాలు కల్పించాలని కోరగా ఈ విషయాన్ని పరిశీలించాలని గృహ నిర్మాణ సంస్థ పీడీని కలెక్టర్ ఆదేశించారు.
- లింగపాలెం మండలం నరసన్నపాలెం గ్రామం యల్లావారిగూడెం ఎస్సీ కాలనీలో మంచినీటి పంపు మరమ్మతులకు గురవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంత వాసులు ఫిర్యాదు చేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈని కలెక్టర్ ఆదేశించారు.
- నల్లజర్ల మండలం పోతవరం గ్రామంలోని సీతమ్మ చెరువుకు గండిపడి కింద పొలాలు ముంపునకు గురవుతున్నాయని, సమస్యకు పరిష్కారం చూపాలని రైతులు కోరారు. దీనిపై విచారణకు ఇరిగేషన్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.


ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ భాస్కర్

కార్యక్రమంలో జేసీ పి.కోటేశ్వరరావు, జేసీ–2 ఎంహెచ్ షరీఫ్, డీఆర్‌ఓ కె.హైమావతి, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఎస్‌ఈ సీహెచ్ సత్యనారాయణరెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కె.కోటేశ్వరి, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ కె.శంకరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సత్వర చర్యలు

డయల్ యువర్ కలెక్టర్‌లో వచ్చే సమస్యలపై సత్వరం స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భాస్కర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 33 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయా సమస్యల క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించినప్పుడే డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి అర్థవంతం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పులిపాటి కోటేశ్వరరావు. అదనపు జేసీ ఎంహెచ్ షరీఫ్, డీఆర్‌ఓ హైమావతి పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల ధర్నా

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ శాఖ కాంట్రాక్ట్ కార్మికులు సోమవారం ఉదయం ధర్నా చేశారు. స్థానిక విద్యుత్ భవనం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.రాజారామ్మోహనరాయ్ మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి, సమాన వేతనం అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీఎఫ్ డబ్బులు, కాంట్రాక్టర్లు కార్మికుల జీతాల్లో కట్ చేసి వారి ఖాతాల్లో జమ చేయడం లేదన్నారు. త్వరలో కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె చేయనున్నట్టు వెల్లడించారు. సీఐటీయూ నగర కార్యదర్శి పి.కిషోర్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పి.సత్యనారాయణ, ఓ.శ్రీనివాసరావు, బి.పెద్దిరాజు, కె.రాజేష్, సీహెచ్ జయరాజ్, ఎం.కిరణ్ పాల్గొన్నారు.

కళాశాలల అండర్-19 జిల్లా జట్ల ఎంపిక


బాస్కెట్‌బాల్ జిల్లా జట్టు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందిస్తాయని కళాశాల ప్రిన్సిపల్ ఎ.వీరభద్రరావు పేర్కొన్నారు. సీఆర్‌ఆర్ అటానమస్ కళాశాలలో జూనియర్ కళాశాలల ఆటల పోటీలు, అండర్ –19 జిల్లా జట్ల ఎంపిక సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కరస్పాండెంట్ యూవీఎస్ రాంప్రసాద్ మాట్లాడుతూ నేడు కళాశాలల విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉండటం విచారకరమన్నారు. వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బడేటి వెంకట్రామయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని గొప్ప క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి ఆదిరెడ్డి సత్యనారాయణ, స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఐజాక్ తదితరులు మాట్లాడారు. జిల్లా హాకీ బాలబాలికల జట్లు, బాస్కెట్‌బాల్, కిక్‌బాక్సింగ్, బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ తదితర విభాగాల్లో క్రీడాకారులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వీఎస్‌వీఎస్ బాపూజీ, వరప్రసాద్, కనకరావు, నాగమణి, పి.శ్రీనివాసులు, జయకుమార్, రాజ పాల్గొన్నారు.

విజేతలు

జిల్లా టెన్నికాయిట్ సింగిల్స్ : విన్నర్ – భీమడోలు ఎస్‌వీ జూనియర్ కళాశాల విద్యార్థి టి.పణీంద్ర. రన్నర్ – దుంపగడప ఏకేపీఎస్ జూనియర్ కళాశాల విద్యార్థి ఓ.పోతురాజు

టెన్నికాయిట్ డబుల్స్ : ధర్మాజీగూడెం శ్రీ సాయి జూనియర్ కళాశాల విద్యార్థి, దుంపగడప ఎకేపీఎస్ కళాశాల విద్యార్థి.

బ్యాడ్మింటన్ సింగిల్స్ : తణుకు మారుతీ జూనియర్ కళాశాల విద్యార్థి కేఎన్‌వీఎస్ సూర్య, తణుకు సాయి జూనియర్ కళాశాల విద్యార్థి పి.శేషసాయి.

ఖాళీ పోస్టుల భర్తీకి డిమాండ్

ఏలూరు (సెంట్రల్) : మున్సిపాల్టీల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఉత్తర్వులు జారీ చేయాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దానాల వెంకట్రావు, బి.సోమయ్యలు సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 110 మున్సిపాల్టీల్లో 852 పోస్టుల భర్తీకి ఈ నెల 24న జీఓ591 విడుదల చేసిందన్నారు. ఇప్పటికే ఆయా మున్సిపాల్టీల్లో ఇప్పటిచే పనిచేస్తున్న దాదాపు 40 వేల మంది కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందిలో అర్హత గల వారితో ఆ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనుభవం, అర్హతున్న పాత సిబ్బందికి న్యాయం చేయాలని, లేకుంటే ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

సెప్టెంబర్ 19 నుంచి దసరా సెలవులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : ప్రభుత్వ పాఠశాలల్లో సెప్టెంబర్ 19 నుంచి30 వరకు దసరా సెలవులు ప్రకటిస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి షేక్ సాబ్జీ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, బి.గోపిమూర్తి, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.వెంకటేశ్వరరావు, కేవీవీ సుబ్బారావులు వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వుల మేరకు 12న తెలుగు, 13న హిందీ, 14న ఇంగ్లీష్, 15న లెక్కలు, 16న సైన్సు, 18న సోషల్ పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు.

ఎన్‌టీఎస్‌ఈ పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : నవంబర్ 5న నిర్వహించే ఎన్‌టీఎస్‌ఈ 1వ లెవెల్ పరీక్షకు 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్‌ఎస్ గంగాభవాని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని గుర్తింపు పొందిన విద్యా సంస్థలు, కేంద్రీయ విద్యాలయాలు, సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈల నుంచి గుర్తింపు పొందిన విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులందరూ ఈ పరీక్షలకు అర్హులని పేర్కొన్నారు. ఈ పరీక్షలకు రూ.200 చలానా రూపంలోనే చెల్లించాలని, ఇతర వివరాలను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్‌ఈఏపీ.ఓఆర్‌జీ ద్వారా పొందవచ్చని వివరించారు. సెప్టెంబర్ 18లోగా దరఖాస్తు చేసుకోవాలని, 20లోగా చలానా చెల్లించాలని, విద్యార్థుల నామినల్ రోల్స్, చలానాలను ప్రధానోపాధ్యాయులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సెప్టెంబర్ 22లోగా సమర్పించాలని కోరారు.

నంద్యాల విజయంతో టీడీపీ సంబరాలు

పెనుగొండ : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయంతో పెనుగొండ మండలంలో ఆ పార్టీ నాయకులు సంబరాలు చేసుకొన్నారు. పెనుగొండ, వడలి, సిద్ధాంతం, నడిపూడిల్లో విజయోత్సవాలు నిర్వహించారు. జెడ్పీటీసీ రొంగల రవికుమార్, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కేతా సత్తిబాబు, మండల అధ్యక్షుడు వెలిచేటి బాబూరాజేంద్రప్రసాద్, వడలి సర్పంచ్ పీతల మంజుల, పెనుగొండ పట్టణ అధ్యక్షుడు కటికిరెడ్డి నానాజీ, ఉప్పలపాటి చంటి, జిల్లా నాయకులు గాజుల పుల్లారావు, గుత్తుల లోకేశ్వరరావు వేంద్రరాము, ఎంపీటీసీలు పోడూరి సత్యనారాయణ, కోరాడ నాగభద్రం, చలుమూరి చంద్రశేఖర్, కొల్లి పెదబాబు, మండ సూర్యప్రసాద్, మన్నే లక్ష్మీనారాయణ చౌదరి, గణపతినీడి బుల్లియ్య, గణపతినీడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'మీ కోసం'లో 11 విజ్ఞప్తులు

పోడూరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో అధికారులకు 11 విజ్ఞప్తులు అందాయి. కొత్తగా రేషన్‌కార్డులు మంజూరు చేయాలని 9 విజ్ఞప్తులు, పింఛన్లు మంజూరు చేయాలని రెండు వినతులు అందాయి. స్థానిక తహసీల్దార్ కె.శ్రీరమణి, ఎంపీడీఓ ఎంకే ప్రసన్న పాల్గొన్నారు.

అంగబలం, అర్థబలంతోనే టీడీపీ గెలుపు

పోడూరు : అంగబలం, అర్థబలంతోనే నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార పార్టీ టీడీపీ అభ్యర్థి గెలిచారని ఎంపీటీసీల చాంబర్ మండల అధ్యక్షుడు పోడూరి సత్యసాయిబాబా, వైస్ ఎంపీపీ శెట్టిబత్తుల సువర్ణ రాజు సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. టీడీపీ అభ్యర్థికి ఓటు వేయకుంటే పింఛన్లు, రేషన్‌కార్డులు ఆపేస్తామని, అభివృద్ధి పనులు నిలిపి వేస్తామని ఓటర్లను అధికార పార్టీ నేతలు బెదిరించారన్నారు. సాధారణంగా ఉప ఎన్నికల్లో అధికార పార్టీకే విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అయినా నంద్యాల ఉప ఎన్నిక కోసం ప్రచారం ముసుగులో రాష్ట్ర మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు అక్కడ ఓటర్లను భయాందోళనలకు గురి చేశారని విమర్శించారు.

స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

పోడూరు : గుమ్మలూరు ఎస్‌బీఐ బ్రాంచి, జిన్నూరు ఇండియన్ బ్యాంకు పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్లు, బీసీ ఫెడరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. గుమ్మలూరు ఎస్‌బీఐ బ్రాంచి పరిధిలోని గుమ్మలూరు, వద్దిపర్రు, రావిపాడు గ్రామాల నుంచి, జిన్నూరు ఇండియన్ బ్యాంకు పరిధిలోని జిన్నూరు, వేడంగి గ్రామాల నుంచి మొత్తం 800 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎంపీడీఓ ఎంకే ప్రసన్న, ఇండియన్‌బ్యాంకు, ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్లు అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలించి ఇంటర్వ్యూలు జరిపారు.

'డిసెంబర్‌లోగా పన్ను వసూళ్లు పూర్తి చేస్తాం'

మొగల్తూరు : ఈ ఏడాది డిసెంబర్‌లోగా ఇంటి పన్నులు పూర్తిస్థాయిలో వసూలు చేస్తామని డీఎల్‌పీఓ జి.శ్రీరాములు తెలిపారు. సోమవారం మొగల్తూరు పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన పరిధిలోని 250 పంచాయతీల్లో రూ.13 కోట్ల 66 లక్షల 53 వేలు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకూ రూ.64 లక్షల 95 వేలు వసూలు చేయడం జరిగిందన్నారు. మిగిలిన వసూళ్లను నెలకు 20 శాతం, వారానికి 5 శాతం చొప్పున కచ్చితంగా వసూలు చేయాలని ఆదేశించామన్నారు. ప్రతి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సాలిడ్ వేస్ట్ మెనేజ్‌మెంట్ యూనిట్‌ను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.

పర్యాటక అంశాలపై డివిజన్ స్థాయి పోటీలు

నరసాపురం : ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ టూరిజం అథారిటీ ఆధ్వర్యంలో 'సుస్థిర పర్యాటకం–అభివృద్ధికి సాధనం అనే అంశం'పై వైఎన్ కళాశాలలో రెండు రోజుల పాటు డివిజన్ స్థాయిలో కళాశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏఆర్ఎస్ కుమార్ చెప్పారు. ఈ నెల 30న ఉదయం 10 గంటలకు పోస్టర్ మేకింగ్, మధ్యాహ్నం 2 గంటలకు పేపర్ ప్రజెంటేషన్, 31న టూరిజం ఫొటోగ్రఫీ, మధ్యాహ్నం 2 గంటలకు క్విజ్ పోటీలు ఉంటాయని చెప్పారు. కళాశాలస్థాయిలో గెలుపొందిన విద్యార్థులు డివిజనల్ స్థాయి పోటీలకు హాజరుకావాలని సూచించారు.

వేడుకగా గణేశ్ నిమజ్జనాలు

పెనుగొండ :

వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికల్లో కొలువైన విఘ్నేశ్వరులను నిమజ్జనం చేయటం ప్రారంభమైంది. పెనుగొండ మండలంలో సోమవారం గణపతి నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. చలువ పందిళ్లలో దంపతులతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వడలిలో పిప్పళ్ల వారి వీధిలోని గణేష్ నిమజ్జనోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇలపర్రులో నిర్వహించిన నిమజ్జనోత్సవం ఆకట్టుకొంది. అఘోరా నృత్యాలు, శివ నృత్యాలు, విచిత్ర వేషధారణలు, కోలాటాలతో గ్రామోత్సవం నిర్వహించారు. పెనుగొండ, చెరుకువాడ, వడలి, సిద్ధాంతం, రామన్నపాలెం, తామరాడ, నడిపూడి, చినమల్లం, ములపర్రుల్లో, వీరప్ప చెరువు, పీతానివారిపాలెంలో గ్రామోత్సవాలు అంగరంగ వైభోగంగా నిర్వహించారు. వేషధారణలు, తీన్ మార్ నృత్యాలతో అలరించారు. గ్రామోత్సవాలు అనంతరం వినాయక ప్రతిమలను సిద్ధాంతం వశిష్ట గోదావరి కేదారీ ఘాట్ వద్ద నిమజ్జనం చేశారు.



నిమజ్జనానికి తరలివెళుతున్న ఆచంట కొత్తూరులోని వినాయకుని ప్రతిమ



పెనుగొండ మండలం వడలి పిప్పళ్ల వారి వీధిలో గణేశ్ నిమజ్జనోత్సవం

ఆచంట మండలంలో..

ఆచంట : మండలంలో వినాయక చవితి వేడుకలకు ఏర్పాటు చేసిన గణేశ్ ప్రతిమలను సోమవారం కోడేరులోని వశిష్ట గోదావరిలో నిమజ్జనం చేశారు. గరగన్నృత్యాలు, తీన్‌మార్ డప్పు వాయిద్యాలు, యవకుల సందడి మధ్య నిమజ్జన కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. ఆచంటలో కొత్తూరు సెంటరు, బాలంవారిపాలెం, మానేవారిపాలెంలో గ్రామోత్సవాలు నిర్వహించి గోదావరిలో నిమజ్జనం చేశారు. మండలంలోని వల్లూరు, ఎ.వేమవరం, కొడమంచిలి గ్రామాల్లో స్వామివారి నిమజ్జనోత్సవాలు జరిగాయి.

సోమరాజు చెరువును మునమర్రులో కలపాలి

పెనుగొండ : సోమరాజు చెరువు గ్రామాన్ని పరిపాలనా సౌలభ్యం, అభివృద్ధికిగాను మునమర్రు పంచాయతీలో కలపాలని సోమరాజు చెరువుకు చెందిన దంపనబోయిన బాలకృష్ణ మీ కోసంలో దరఖాస్తు చేశారు. సోమవారం తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన మీ కోసంలో తొమ్మిది దరఖాస్తులు అందినట్టు ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ శింగంశెట్టి రమేష్ తెలిపారు. పెనుగొండ పంచాయతీ పాలకవర్గ అత్యవసర సమావేశం వెంటనే నిర్వహించాలని పెనుగొండకుచెందిన కందికట్ల మదనమోహన రావు అభ్యర్థన అందజేశారన్నారు. ఇంటి స్థలానికి మూడు, రేషన కార్డులకు రెండు, వృద్ధాప్య ఫించనుకు రెండు దరఖాస్తులు వచ్చాయని వివరించారు. తహసీల్దారు బొడ్డు శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ ఎస్.వెంకట్రాజు, పంచాయతీ రాజ్ ఏఈ సీహెచ్ మణికుమార్, వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



పెనగొండలో నిర్వహించిన మీకోసంలో దరఖాస్తు స్వీకరిస్తున్న తహసీల్దారు శ్రీనివాసరావు

రేపు మండల పరిషత్ సమావేశం

ఆచంట : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీపీ మేకా పద్మకుమారి అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు విధిగా పాల్గొవాలని కోరారు.

620 మందికి ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

పెనుగొండ :

స్వయం ఉపాధి సోపానం లబ్ధిదారుల ఎంపికకు కొఠాలపర్రు, పెనుగొండకు చెందిన దరఖాస్తుదారులకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్టు ఎంపీడీవో డీఎస్ పద్మిని తెలిపారు. ఇంటర్వ్యూలకు 620 మంది హాజరైనట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ పల్లి జూలీసురేఖ, పెనుగొండ సర్పంచ్ యాదాల ఆశాజ్యోతి, దేవ సర్పంచ్ వెలిచేటి బాబూరాజేంద్ర ప్రసాద్, కొఠాలపర్రు సర్పంచ్ కోళ్ల గోవిందరావు, మార్టేరు నీటి సంఘం చైర్మన్ గంధం వెంకట్రాజు, జన్మభూమి కమిటీ సభ్యులు కేతా సత్తిబాబు, ఎంపీటీసీలు ఏడిద కోదండచక్రపాణి, పోడూరి సత్యనారాయణ, కో–ఆప్షన్ సభ్యుడు షేక్ సుజాయుద్దీన్ పాల్గొన్నారు.



పెనుగొండలో స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు

శ్రీవల్లి మృతికి సంతాపం

ఆచంట :

మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు తమ్మినీడి శ్రీవల్లి మృతికి పలు పార్టీల నాయకులు సంతాపం తెలిపారు. సోమవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో సీపీఎం రాష్ట్ర నాయకుడు ఆర్.సత్యనారాయణరాజు, సీపీఎం జిల్లా కార్యదర్శి బలరామ్, సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్, సీపీఐ, సీఐటీయూ రాష్ట్ర నాయకుడు నెక్కంటి సుబ్బారావు, ఆచంట, పెనుగొండ, పోడూరు, పెనుమంట్ర మండలాల టీడీపీ అధ్యక్షులు కేతా మీరయ్య, వెలిచేటి బాబూరాజేంద్రప్రసాదు, బొక్కా నాగేశ్వరరావు, తమనంపూడి శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

వెండితెర



ఆచంట	
కల్యాణచక్రవర్తి	: జయజానకి నాయక
పెనుగొండ	
మినర్వా	: నేనే రాజు నేనే మంత్రి
వల్లూరు	
విజయకృష్ణ	: వివేకం, ఆనందో బ్రహ్మ
పాలకొల్లు	
గీతా అన్నపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
మారుతి	: లై
దాసరి మినీ	: దువ్వాడ జగన్నాథం
శ్రీనివాస డీలక్స్	: జయ జానకి నాయక
శ్రీనివాస మినీ	: నిన్ను కోరి
శ్రీనివాస డీటీఎస్	: గ్రీన్‌కార్డు
రంజని	: దర్శకుడు
తణుకు	
శ్రీలక్ష్మి	: జయ జానకి నాయక
మినీ లక్ష్మి	: లై
నరేంద్ర	: నేనేరాజు నేనే మంత్రి
మినీ నరేంద్ర	: శమంతకమణి
వెంకటేశ్వర	: ఆనందో బ్రహ్మ
ప్రత్యూష	: ఫిదా, దర్శకుడు
శ్రీ చిత్ర	: అనబెల్

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు   2) డైనమైట్
   3) డైనమో   4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు   2) 30 రోజులు
   3) ఒక రోజు   4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం   2) గాఢత
   3) ద్రవ్యరాశి   4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది   2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము   2) మెగ్నీషియం
   3) అల్యూమినియం   4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం   4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం   3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
   1) ఎరుపు   2) నలుపు
   3) నీలం   4) తెలుపు
11. 'డయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
   1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
   2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
   3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
   4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?





   1) క్రిట్రాన్   2) MOSFET
   3) ఘనస్థితి రిలే   4) సాలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
   1) సిలికాన్   2) కార్బన్
   3) హైడ్రోజన్   4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
   1) ఇనుము   2) కార్బన్
   3) సిలికాన్   4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
   1) అతినీలలోహిత కిరణాలు
   2) మైక్రో తరంగాలు
   3) పరారుణ వికిరణం
   4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
   1) పాలి ఇథిలిన్   2) పాలి సిలికాన్
   3) పాలి వినైల్ క్లోరైడ్
   4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
   1) పొటాషియం క్లోరైడ్
   2) సెల్యూలోజ్ నైట్రేట్
   3) పొటాషియం నైట్రేట్
   4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
   1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
   2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
   3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
   4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
   1) 1   2) 2   3) 3   4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
   1) బెర్నౌలీ సిద్ధాతం
   2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
   3) పాస్కల్ సూత్రం
   4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
   1) మైక్రో తరంగాలు
   2) పరారుణ తరంగాలు
   3) శబ్ద తరంగాలు
   4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
   1) అనునాద శబ్దం
   2) సంపోషక వ్యతికరణం
   3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
   4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
   1) ఎరుపు   2) తెలుపు
   3) ఆకుపచ్చ   4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
   1) అనుదైర్ఘ్య తరంగాలు
   2) తిర్యక్ తరంగాలు   3) స్థిర తరంగాలు
   4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు

Real Numbers

Euclid's Divisadfion Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \le r \le b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \ne 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer. We apply the division lemma with a, b= 3

Since $o \le r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.



Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as

$x = p_1p_2...p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \le p_2 \le ... \le p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.
   i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these





3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వృండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాలలాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ఫ్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్షైర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వ వార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

ఔరా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e


నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



శ్రీవారి ఆలయానికి రూ.3.51 లక్షల సమర్పణ



దాత రామ సూర్యనారాయణకు విరాళం బాండును అందజేస్తున్న ఆలయ ఏఈఓ

దేవరపల్లి : ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయంలోని వివిధ పథకాలకు పలువురు దాతలు సోమవారం రూ. 3.51 లక్షలను సమర్పించారు. హైదరాబాద్‌కు చెందిన సామవేదం రామ సూర్యనారాయణ నిత్యాన్నదాన ట్రస్టుకు రూ. 1,00,00లను, అలాగే గో సంరక్షణ పథకానికి రూ. 50 వేలను విరాళంగా ఆలయ కార్యాలయంలో అధికారులకు అందించారు. విజయవాడకు చెందిన చెరుకూరి వెంకట గోపాలకృష్ణ నిత్యాన్నదాన పథకానికి రూ. 1,00,116ను, రాజమహేంద్రవరానికి చెందిన తుమ్మలపల్లి సత్యనారాయణ, రత్నావతి దంపతులు రూ. 51,120ను, పెదపాడుకు చెందిన బొప్పన నాగవెంకట శివనారాయణ బొప్పన హసన్ సాయి పేరున రూ. 50,416ను అధికారులకు అందజేశారు. మొత్తం రూ. 3,51,652 లు విరాళంగా సమకూరినట్లు ఆలయ ఈఓ వేంద్ర త్రినాథరావు తెలిపారు. దాతలకు ఆలయ అధికారులు విరాళం బాండులను అందించి, అభినందించారు.

రాట్నాలమ్మకు కానుకల రూపంలో రూ.12.73 లక్షలు



రాట్నాలమ్మ హుండీ లెక్కిస్తున్న దృశ్యం

పెదవేగి రూరల్ : రాట్నాలకుంట రాట్నాలమ్మ వారి ఆలయ హుండీని ఆలయ సిబ్బంది, అధికారులు సోమవారం లెక్కించారు. గత మే 25 నుంచి మూడు నెలల మూడు రోజులకు గానూ రూ.12,73,768 కానుకల రూపంలో ఆదాయం లభించిందని దేవస్థాన చైర్మన్ రాయల విజయ భాస్కరరావు చెప్పారు. హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ కె.అనురాధ పర్యవేక్షించారు.



మెన్ డబుల్స్‌లో తలపడుతున్న ఆర్.సాత్విక్, జి.కృష్ణ



ఉమెన్ సింగిల్స్ పోటీల్లో తలపడుతున్న ఎం.తనిష్క

హోరా హోరీగా బ్యాడ్మింటన్ పోటీలు

ఇంటర్ స్టేట్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

భీమవరం : భీమవరం కాస్మో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో కాస్మో క్లబ్‌లో నిర్వహిస్తున్న గోకరాజు రంగరాజు మెమోరియల్ 73వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీలు రెండో రోజు సోమవారం హోరా హోరీగా సాగాయి. ఈ పోటీల్లో సీనియర్ మిక్సిడ్ టీమ్ చాంపియన్ షిప్ సెమీ ఫైనల్స్‌లో ఆంధ్ర, కర్నాటక జట్లు తల పడ్డాయి. మెన్స్ సింగిల్స్ పోటీల్లో కె.జగదీష్, ఎస్.డానియల్ ఫరీద్‌పై 18–21, 4–21 స్కోరు తేడాతో విజయం సాధించగా, ఉమెన్ సింగిల్స్‌లో ఎం.తనిష్క, వి.రూత్ మిషపై 21–14, 21–13 స్కోరుతో విజయం సాధించింది. మెన్స్ డబుల్స్‌లో జి.కృష్ణ ప్రసాద్, ఆర్.సాత్విక్ ప్రసాద్ జోడి జి.కిరణ్‌కుమార్, వైభవ్ జోడిపై 21–15, 21–10 స్కోరుతో గెలిచారు. ఉమెన్ డబుల్స్‌లో ఎ.అక్షిత, పి.సోనిక సాయి జోడి బి.వర్ష, జీఎం నిశ్చిత జోడిపై 21–13, 21–14 స్కోరుతో విజయం సాధించారు.

కర్నాటక, తెలంగాణా జట్ల మధ్య జరిగిన మెన్స్ సింగిల్స్‌లో అశ్విన్ పాల్, కె.అజయ్‌కుమార్‌పై 4–21, 17–21, ఉమెన్స్ సింగిల్స్‌లో ట్రిస్సా జాలీ, కె.వైష్ణవిపై 17–21, 13–21 , మెన్స్ డబుల్స్‌లో ఎస్.సంజిత్, ఎస్.థామస్ జోడి పి.విష్ణువర్ధన్ గౌడ్, పి.శ్రీకృష్ణసాయికుమార్ జంటపై 21–14, 18–21, 21–19, ఉమెన్స్ డబుల్స్‌లో అగ్నా అంటో, ట్రిస్సా జాలీ జంట ఎ.అభిలాష, కె.భార్గవిపై 21–5, 21–14 తేడాతో విజయం సాధించారు. మిక్సడు డబుల్స్‌లో అగ్నా అంటో, ఎస్.సంజిత్ జంట, కె.వైష్ణవి, పి.శ్రీకృష్ణ సాయికుమార్‌పై 18–21, 21–12, 18–21, 21–18, 12–21 స్కోరు తేడాతో విజయం సాధించారు.

జూనియర్ మిక్సడు టీం చాంపియన్ షిప్ సెమీ ఫైనల్స్‌లో..

ఆంధ్రా, కర్నాటక మధ్య జరిగిన పోటీల్లో బాయ్స్ సింగిల్స్‌లో కె.జగదీష్, ఎస్.నిఖిల్ శ్యామ్‌పై 16–21, 22–20, 21–16, గర్ల్స్ సింగిల్స్‌లో ఎ.అక్షిత, వై.ధృతిపై 21–23, 19–21, బాయ్స్ డబుల్స్‌లో జి.కృష్ణప్రసాద్, కె.సాయిపవన్ జంట కె.గణేష్, ఎస్.అభి అముదాన్ జంటపై 21–9, 21–11, గరల్స్ డబుల్స్‌లో ఎ.అక్షిత, కె.ప్రతి జంట–పి.కీర్తన, ఎస్.మేధ జంటపై 21–12, 16–21, 14–21, మిక్సడు డబుల్స్‌లో జి.కృష్ణ ప్రసాద్, కె.ప్రీతి జంట సాయి కృష్ణ ప్రసాద్, వై.ధ్రితి జంటపై 22–24, 21–19, 21–15 స్కోరు తేడాతో విజయం సాధించారు.

కర్నాటక, తెలంగాణ మధ్య జరిగిన పోటీల్లో ..

బాయ్స్ సింగిల్స్‌లో అజయ్ సతీష్‌కుమార్ పి.లోహిత్‌పై 21–16, 21–14, గరల్స్ సింగిల్స్‌లో వి.ఆద్య, ఎం.మేఘనారెడ్డిపై 21–18, 21–5, బాయ్స్ డబుల్స్‌లో బి.అమిబుత్, డి.జాన్ జంట బి.సాయి రోహిత్, సీహెచ్ ఆకాష్ జంటపై 16–22, 18–21, గరల్స్ డబుల్స్‌లో అనుగ్రహ, రెజా ఫరహత్ జంట బి.సుప్రియ, కె.వన్షిక జంటపై 21–14, 21–10 స్కోరు తేడాతో విజయం సాధించినట్లు క్లబ్ సెక్రటరీ టి.కృష్ణబాబు తెలిపారు.

విద్యాగణపతికి కనకాంబరాల అలంకరణ



గణపతి నవరాత్రి ఉత్సవాలో భాగంగా గునుపూడిలో కొలువైన శ్రీ విద్యాగణపతి స్వామి వారి ఆలయంలో సోమవారం స్వామి వారికి ప్రత్యేక కనకాంబరాలతో అలంకరణ చేశారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెరుకుపల్లి మురళీ కృష్ణ, నాచు వెంకటేశ్వరరావు, బ్రహ్మాజోస్యుల సుబ్రహ్మణ్యం, ఆలయ అర్చకుడు కొమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

- భీమవరం (ప్రకాశంచౌక్)

చల్లని దేవుళ్లు



గణపతి నవరాత్రులను పురస్కరించుకుని ఏలూరులోని విజయవిహార్ సెంటర్‌లో వరసిద్ధి వినాయక కమిటీ ఐస్‌తో తయారు చేసిన దేవతామూర్తుల ఆకృతులను ప్రదర్శించారు. వీటిలో వినాయకుడు, శివలింగం, వేంకటేశ్వర స్వామి చిత్రాలను ఐస్‌తో రూపొందించారు. వీటిని దర్శించుకుంటున్న భక్తులు చల్లని చూపులు ప్రసరించాలని వేడుకుంటున్నారు.

- ఫొటోగ్రాఫర్ / సాక్షి, ఏలూరు

15 నిమిషాల్లో పాస్ పుస్తకాలు

ఏలూరు (మెట్రో) : జిల్లాలోని రైతులందరూ మీ సేవా కేంద్రాల ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్‌ను 15 నిమిషాల్లో పొందే అవకాశాన్ని కల్పించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పులిపాటి కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల ప్రకారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా మీ సేవా పోర్టల్‌లో ప్రింటింగ్ ఆఫ్ పట్టాదారు పాస్ బుక్ కమ్ టైటిల్ డీడ్ అనే సర్వీసును ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జేసీ కోరారు.

తగ్గుతున్న గోదావరి వరద

కొవ్వూరు : గోదావరిలో వరద తగ్గు ముఖం పట్టింది.ధవళేశ్వరం ఆనకట్ట వద్ద సోమవారం సాయంత్రం 6 గంటలకు నీటి మట్టం 10.20 అడుగులుగా నమోదైంది. ఉభయ గోదావరి జిల్లాల్లోని మూడు డెల్టాలకు 10,900 క్యూసెక్కుల నీటిని విడిచి పెడుతున్నారు. తూర్పు డెల్టాకు 3,600, సెంట్రల్ డెల్టాకు 2,300, పశ్చిమ డెల్టాకు 5 వేల క్యూసెక్కులు వంతున సాగునీరు అందిస్తున్నారు. మిగిలిన 1,30,643 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడిచి పెడుతున్నారు.

పశ్చిమ డెల్టాకు 5 వేల క్యూసెక్కులు : పశ్చిమ డెల్టాకు సోమవారం సాయంత్రం నుంచి 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీనిలో జీ అండ్ వీ కెనాల్‌కి 653, నరసాపురం కాలువకి 1567, ఉండి కాలువకి 1408, ఏలూరు కెనాల్‌కి 820, అత్తిలి కాలువకి 239 క్యూసెక్కులు చొప్పున సాగునీరు విడిచిపెడుతున్నారు.

విద్యా లోకానందం



- అంకితభావానికి అవార్డు
- దేవరపల్లి హెచ్ఎంకు 'జాతీయ' గుర్తింపు
- ఉత్తర్వులు విడుదల
- ఉపాధ్యాయుల హర్షం

2008లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న రెడ్డి లోకానందరెడ్డి

దేవరపల్లి :

ఆయన విద్యా లోకానికి ఆనందం పంచారు. జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించారు. అంకితభావంతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన పేరు లోకానందరెడ్డి. దేవరపల్లి మండలం త్యాజంపూడి జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం.

సెప్టెంబర్ ఐదున జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా త్యాజంపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రెడ్డి లోకానందరెడ్డిని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. ఈ మేరకు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఉపాధ్యాయ దినోత్సవం నాడు భారత రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకోనున్నారు. 1959 జనవరి 20న సుబ్బారెడ్డి, పద్మావతి దంపతులకు కామవరపుకోట మండలం జలవారిగూడెంలో జన్మించిన లోకానందరెడ్డి బొర్రంపాలెం, యర్నగూడెం, కొమ్ముగూడెం, వీరంపాలెం, కామవరపుకోట, త్యాజంపూడి పాఠశాలల్లో విద్యాభ్యాసం చేశారు. అనంతరం ఉపాధ్యాయ వృత్తి చేపట్టి అవే పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. 1983లో బొర్రంపాలెం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ప్రవేశించిన లోకానందరెడ్డి అంకిత భావంతో పనిచేసి 2008, 2014 సంవత్సరాల్లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. అప్పటి ముఖ్యమంత్రులు వై.ఎస్.రాజశేఖరరెడ్డి, ఎన్. చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

వృత్తిపై మమకారం.. సేవాభావం

లోకానందరెడ్డికి వృత్తిపై మమకారం ఎక్కువ. తన కుమార్తె, కుమారుల వివాహాల సమయంలోనూ ఆయన సెలవు పెట్టకుండా పనిచేశారు. 2015లో పదో తరగతి పరీక్షల సందర్భంగా రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైనా.. శస్త్రచికిత్స జరిగినా.. త్వరగా కోలుకుని విధులకు హాజరయ్యారు. ఆయనకు సేవాభావం కూడా ఎక్కువే. పేద విద్యార్థులకు ఆర్థికంగా సాయం చేసి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. దాతల సహకారంతో త్యాజంపూడి హైస్కూలును అబివృద్ధి చేస్తున్నారు.

మరెన్నో అవార్డులు

లోకానంద రెడ్డిని మరెన్నో అవార్డులు వరించాయి. 2004లో ప్రతిభా అవార్డు, 2005లో జిల్లా ఉత్తమ అవార్డు, 2008లో ఎన్ఎఫ్‌టీడబ్ల్యూ అవార్డు, 2011లో ఉత్తమ పాఠశాల అవార్డు, 2012లో విద్యాప్రదాత, ఆల్ ది బెస్ట్, గురుబ్రహ్మ, అవార్డులు అందుకున్నారు. 2014లో బౌద్ధ ప్రచార సంస్థ ద్వారా ఆదర్శ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. అనంతరం రాష్ట్రస్థాయి అవార్డును అందుకుని ప్రముఖులతో సత్కారాలు పొందారు.

అవార్డు నగదు పాఠశాలకే..



జాతీయ అవార్డుగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 50 వేల నగదును పాఠశాల అభివృద్ధికే విరాళంగా అందజేస్తా. ఉద్యోగ విరమణ వరకూ విద్యాభివృద్ధికి కృషి చేస్తా. ఇటీవల అమెరికాలోని సైన్స్ సెంటర్‌ను సందర్శించి అక్కడ విద్యా విషయాలను వివిధ పాఠశాలల్లో ప్రదర్శించాము. కొలంబియా, బోస్టన్, హరిబాగ్ విశ్వ విద్యాలయాలను సందర్శించాం.

లోకానందరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, త్యాజంపూడి

మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహం



లోకానంద రెడ్డి మెరిట్ విద్యార్థులను గుర్తించి ప్రోత్సహిస్తారు. ఐదేళ్లుగా పాఠశాలను అభివృద్ధి చేశారు. దాతలను సమీకరించి మౌలిక వసతులు కల్పించారు. ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా ఉన్నారు. పదో తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధనలో కృషి చేస్తున్నారు.

– టి.వి.రామారావు, ఉపాధ్యాయుడు, జెడ్పీ హైస్కూల్, త్యాజంపూడి

పేద విద్యార్థులకు సాయం



లోకానంద రెడ్డి మాస్టారు పేద విద్యార్థులకు సాయం చేస్తున్నారు. పాఠశాల అభివృద్ధితోపాటు విద్యాప్రమాణాలు పెంచడానికి కష్టపడుతున్నారు. ఆదివారమూ పాఠశాలకు వచ్చి పనిచేస్తూ ఉంటారు. ఆయనకు జాతీయ అవార్డు రావడం ఆనందంగా ఉంది. విద్యార్థులకు క్రమశిక్షణతోపాటు మంచి విద్యను బోధిస్తున్నారు. ఖాళీ సమయంలో క్లాసులకు వచ్చి గణితం, ఇంగ్లిషు అర్థమయ్యేలా బోధిస్తారు.

– టి. నాగరత్నం, 10వ తరగతి విద్యార్థిని, జెడ్పీ హైస్కూలు, త్యాజంపూడి

తెలుగుతల్లీ వందనం



నేడు తెలుగు భాషా దినోత్సవం

తెలుగుజాతి మనది.. నిండుగ వెలుగు జాతి మనది.. విశ్వ యవనికపై తెలుగు స్థానం సుస్థిరం.. పంచదార కన్నా.. పాల మీగడ కన్నా మధురమైనది మన భాష. రెండువేల సంవత్సరాల పైబడి చరిత్ర ఉన్న తెలుంగుకు ప్రాచీన హోదా కోసం న్యాయం స్థానం వరకూ వెళ్లి పోరాడి సాధించుకున్నాం. దీనిని పదికాలాలపాటు పదిలంగా కాపాడుకోవడం మన బాధ్యత.. నేడు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా దీనికోసం అందరం బాస చేద్దాం.. భాషకు బాసటగా నిలుద్దాం..

– ఉంగుటూరు

అందమైన నుడికారం కల మృధుమధుర భాష తెలుగు. చెరుకు కన్నా తీయనైనది.. పనస కన్నా.. మధురమైనది తెలుగు అని మన పూర్వీకులు కొనియాడారు. రెండు వేల ఏళ్ల క్రితమే అవనిపై ఆవిర్భవించిన భాష మనది. ఇంత గొప్ప భాష ప్రస్తుతం సంక్లిష్టంలో పడింది. మాతృభాష మాట్లాడడాన్ని చాలామంది చిన్నతనంగా భావిస్తున్నారు. పాఠశాలలు, విద్యాసంస్థల్లో తెలుగు మాట్లాడితే పిల్లలకు జరిమానాలు విధిస్తున్నారు. ఈ పరిస్థితి మారాలి. పరాయి భాష మోజులో మన భాషను మరిచిపోకూడదని భాషా ప్రేమికులు కోరుతున్నారు. దీనికోసం ప్రముఖ విద్యావేత్త, తెలుగు పండితుడు డాక్టర్ జటావల్లభుల సాయిరాం తెలుగు భాష పదిలం కోసం పది సూచనలు చేశారు.

తెలుగు పిడుగు.. గిడుగు



గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిరోజున తెలుగు భాషా దినోత్సవం జరుపుకోవడానికి ప్రత్యేక కారణం ఉంది. శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేట గ్రామంలో 1863 ఆగస్టు 29న జన్మించిన గిడుగు రామ్మూర్తి పంతులు ప్రముఖ కవి గురజాడ అప్పారావు సహాధ్యాయి. రామ్మూర్తి పంతులు తెలుగు భాషా వికాసానికి ఎనలేని కృషి చేశారు. వ్యవహారిక భాషోద్యమానికి నాయకత్వం వహించారు. అందుకే ఆయన పుట్టినరోజును తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

తెలుగు సంస్కృతి ప్రత్యేకమైనది

మన తెలుగు సంస్కృతి, సంప్రదాయం ప్రత్యేకమైనది. మానవీయ కోణంలోనూ భారతీయ దార్శనికతలోనూ తెలుగు సంప్రదాయాల పాత్ర అమోఘమైనది. వివిధ ఆచార వ్యవహారాల్లోనూ, పెళ్లి,పేరంటాల్లోనూ, నోములు, వ్రతాల్లోనూ మానవ సేవే మాధవ సేవ పరమార్థాన్ని నింపుకోవడం మన ప్రత్యేకత. సంక్రాంతి, అట్లతద్దె పర్వ దినాల సమాచరణలో పదహారణాల తెలుగు సంస్కృతి ఉట్టిపడుతూ ఉంటుంది.

తెలుగు 'పది'లం కావాలంటే

- ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, అధికార సమాచార వినిమయం కేవలం తెలుగులోనే అమలు కావాలి.
- తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలపై మక్కువను పెంచే పాఠ్యాంశాలు విద్యార్థులకు చేరువ చేయాలి.
- తెలుగు వారి ప్రధాన పండగలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిధుల లేమి లేకుండా నిర్వహించాలి.
- కవులు, కళాకారుల ప్రతిభను గుర్తించాలి. రాగద్వేషాలు లేకుండా, ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఇది జరగాలి.
- అంతర్జాతీయ స్థాయికి తెలుగు ఘనతను చేర్చిన ప్రతిభావంతులకు, అందుకు మార్గదర్శకులుగా ఉన్నవారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ముఖ్యంగా యువ రచయితలకు ప్రోత్సాహం ఉండాలి.
- తెలుగు రుచులు, తెలుగు అభిరుచులను పెంచేలా ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా కార్యాచరణ ప్రారంభించాలి.
- తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులకు విద్యా ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి.
- ప్రభుత్వం తెలుగు శతక పద్యాలపై రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించి, ప్రతిభను ప్రోత్సాహించాలి.
- నూతన రచనలు వెలుగులోకి రావడానికి చేయూతనివ్వాలి.
- ప్రతి జిల్లా కేంద్రంలోనూ తెలుగు వికాస భవనాలు నిర్మించి తెలుగు భాషా సేవా కార్యక్రమాలు నిర్వహించాలి.



డాక్టర్ జటావల్లభుల సాయిరాం

తెలుగు తేజం

సూర్యకాంతి వెచ్చదనం
చంద్రకాంతి చల్లదనం
అజంతా భాష
అందమైన భాష
నా తెలుగు భాష
శాతవాహనుల ఏలుబడిలో
తొలి అడుగు వేసింది తెలుగు
కాకతీయుల గొడుగు నీడలో
కదం తొక్కింది తెలుగు
కృష్ణ దేవరాయుల పాలనలో
పడగెత్తి నిలిచింది తెలుగు
నాంది పలికింది తెలుగు
మన మాతృభాష తెలుగు
ప్రఖ్యాత భాష తెలుగు
అత్యంత ప్రాచీన భాష తెలుగు
మన చేతనతో
తెలుగుకు రావాలి
పూర్వ వైభవం
దశదిశల వ్యాపించాలి
తెలుగు తేజం



పంపన సాయిబాబు, తెలుగు ఉపాధ్యాయులు, జెడ్పీ ఉన్నత పాఠశాల, వీరవాసరం

మనః'పూర్వ'క వందనం

ఆదికవిని మరిపించావు
ఆదికవిని నీ వర్ణమాలతో మైమరపించావు
నీ సాహితీ క్షేత్రంలో
ఎంతోమంది కవులు ఘనకీర్తికెక్కారు
నిన్నుతాకి పునీతులైన కవీంద్రులు
ఎందరో ఎందరెందరో
నీవు మాకెప్పుడూ పదహారణాల
నిత్య నూతన తరుణిలా కనిపిస్తావు
ఎన్ని హైటెక్కులు
ఎన్ని గ్లోబలైజేషన్‌లు వచ్చినా
నీ శోభ నీదే
కార్పొరేట్ కర్మాగారాల్లో
నీ ఊసేలేకపోయానా
చివరికి పోటీ పరీక్షలకు నీవే దిక్కు
వచ్చీరానీ యాంకరింగ్‌లతో
నిన్ను గాయపరుస్తుంటే
పై నుంచి ఆదికవులు
నిన్ను మరుగున పడనివ్వకుండా
ఎల్లప్పుడూ దీవిస్తూనే ఉంటారు
నిన్ను పండిత వర్గానికే
పేటెంట్ రైట్స్ కాకుండా
పామరవర్గానికి దగ్గరగా చేసిన
వ్యావహారిక భాషోద్యమ పిడుగు
మన గిడుగు నిత్యస్మరణీయుడు
గ్రాంథికం నుంచి నిన్ను
ఆధునిక పుంతలు తొక్కించిన
గిడుగు నీకు మానస పుత్రుడు
ఆధునిక ప్రక్రియలతో శోభిల్లుతూ..
ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్‌గా
దేశభాషలందు తెలుగు లెస్సగా
నేడు ప్రాచీన భాషగా
హోదా పొందిన ఓ మాతృమూర్తి
నీకిదే వందనం, పాదాభివందనం



ఎం.పెద్దిరాజు, తెలుగు ఉపాధ్యాయుడు, పంగిడిగూడెం ఉన్నతపాఠశాల, ద్వారకాతిరుమల మండలం

రాజుగారి పెరటి చెట్లు



దొండ ఉసిరి చెట్టును చూపిస్తున్న సూర్యనారాయణరాజు

ఆయన పేరు ఎం.వి.సూర్యనారాయణరాజు. ఊరు ఏలూరుపాడు. స్వాతంత్ర్య సమరయోధుడు. రైతు కార్యాచరణ సమితి సభ్యుడు. ఆయన తన పెరడులో ఔషధగుణాలున్న మొక్కలు పెంచుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయనకు మొక్కలు పెంచడమంటే ఇష్టం, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పలు రకాల పండ్ల మొక్కలను తీసుకొచ్చి ఇక్కడ పెంచుతున్నారు. ఇవి పండ్లు కూడా కాస్తున్నాయి. కమరిక, దొండ ఉసిరి, కమలా నిమ్మ, అంజూర పండ్ల చెట్లుతోపాటు సపోటా, మామిడి, రాసి ఉసిరి, జామ వంటి చెట్లు ఆయన పెరటిలో ఉన్నాయి. దొండ ఉసిరి, కమరిక, అంజూర ఫలాల్లో ఔషధ గుణాలు ఉంటాయని సూర్యనారాయణరాజు తెలిపారు. ఎటువంటి మందులూ వాడకుండా వీటిని సహజసిద్ధంగా పెంచుతున్నట్టు వివరించారు. దొండ ఉసిరిని కూరల్లోనూ వినియోగించవచ్చని ఆయన వెల్లడించారు.

– కాళ్ల



ఆహా అంజూర

కమ్మని కమరిక



అరుదైన కమలా నిమ్మ



ఆరోగ్య సిరి రాసి ఉసిరి

ఆహా..! సొరపిట్టు

క్రేజీ నాన్‌వెజ్ డిష్

- ఓ పట్టుపట్టు
- పసందైన వంటకం
- మాంసాహారులు లొట్టలేయాల్సిందే
- పాలసొర టేస్టే వేరు

తాడేపల్లిగూడెం :

సొరపిట్టు. ఇది తమిళనాడు బ్రాండ్ వంటకం. చూడగానే నోరూరిస్తుంది. మాంసాహార ప్రియులే కాకుండా శాకాహారులూ ఒక్కసారి టేస్టు చూస్తే పోలా అనుకునేలా ఉండే లావిష్ డిష్ ఇది. సముద్రపు చేపలకు మన ప్రాంతంలో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. సముద్రపు సొర చేపలతో చేసే ప్రత్యేకమైన వంటకం పిట్టు. ఇది ఇటీవల ప్రత్యేక మెనూగా మారింది. విందులు, వినోదాలలో పాలుపంచుకుంటోంది. భుజించడానికి రుచికరంగా ఉండటంతోపాటు ముళ్ల వంటి బెడద లేకపోవడం దీని ప్రత్యేకత. నరసాపురం, అంతర్వేదిల నుంచి సొర చేపలు భీమవరం మార్కెట్‌కు వస్తున్నాయి. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు రవాణా అవుతున్నాయి. దీంతో వీటి కొనుగోలుకు మాంసాహార ప్రియులు ఆసక్తి చూపుతున్నారు. ఎవరైనా సొరపిట్టు కూర ఒక్కసారి తింటే.. కోరిమరీ మళ్లీమళ్లీ చేయించుకోవాలనుకుంటారు. దీనిలో ఎలాంటి అతిశయోక్తి లేదు.



చవులూరించే సొర పిట్టు



సొర చేపలు

రెండురకాల సొరలు

సొర చేపలలో రెండు రకాలు ఉన్నాయి. ముంబై వంటి ప్రాంతాల నుంచి వచ్చేవి ఓ రకం. మన ప్రాంతంలో పాలసొరలు ఎక్కువగా దొరుకుతాయి. ఈ రకం చేప ధర కిలో రూ.300 వరకు ఉంది. ముంబై నుంచి వచ్చే సొరలు పెద్దవిగా ఉంటాయి. ఇవి కిలో రూ.150కి దొరుకుతాయి. కానీ పాల సొరకున్నంత రుచి ముంబై సొరలకు ఉండదు.



సొరచేప ముక్కలు

చింతచిగురుతో వండితే వాహ్..

సొరచేపను నాలుగు రకాలుగా వండుకోవచ్చు. ఎక్కువగా సొరపిట్టుగా వండుతారు. సొర చేపను ముక్కలుగా చేసిన తర్వాత వాటిలో కొద్దిగా నీరు పోసి. చిటికెడు పసుపు వేసి స్టౌపై పది నిమిషాలు ఉడకనివ్వాలి. తర్వాత వేరే బాణీలో నూనె పోసి ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, జీలకర్ర, అల్లం పేస్టు వేయాలి. పది నిమిషాలు వేయించిన తర్వాత అంతకు ముందు పసుపు వేసి ఉడికించిన సొర చేప ముక్కల పైతోలును తీసి ముక్కలను బాగా పిసకాలి. అలా వచ్చిన పిట్టును వేయించిన ముక్కలలో వేయాలి. కొద్దిగా పసుపు, కారం, ఉప్పు చల్లి కలపాలి. పది నిమిషాల అనంతరం కరివేపాకు. కొత్తిమీర వేసి ఉడికించి ఐదు నిమిషాల తర్వాత దించాలి. దీనిని వేడివేడి అన్నంలో కలుపుకుని తింటే ఆ అనుభూతే వేరు. సొర పిట్టులో చింతచిగురు వేసి వండుకుంటే ఇంకా బాగుంటుంది. సొర ఇగురు, సొర పులుసు కూడా పెడతారు. కొందరు సొర పిట్టులో కోడిగుడ్డు సొనను కూడా వేసుకుని వండుకుంటారు. ఇదొక రుచి.